Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, సెప్టెంబరు 18, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## హీరోయిన్ దిశా పటానీ ఇంటిపై కాల్పులు.. నిందితుల ఎన్‌కౌంటర్

న్యూఢిల్లీ: బాలీవుడ్ హీరోయిన్ దిశా పటానీ ఇంటిపై కాల్పుల ఘటన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దిశాపఠానీ ఇంటిపైకి కాల్పులకు తెగబడ్డ నిందితుల్ని పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. ప్రముఖ అంతర్జాతీయ నేరస్థుల ముఠా సభ్యులైన ఈ ఇద్దరిని ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు.



# రాష్ట్రంలోని అన్నివర్గాలను ప్రభుత్వం వేధిస్తోంది

- సీఎం వేధింపుల వల్లే మెట్రో నుంచి ఎల్అండ్‌టీ నిష్క్రమణ
- త్వరలో ఎమ్మార్ ఆస్తులను అమ్మే ప్రయత్నాల్లో సీఎం
- జైపాల్ రెడ్డి కుటుంబ భూముల కోసమే ఫోర్త్ సిటీకి రోడ్డు
- రేవంత్ ముమ్మాటికీ బీజేపీ మనిషి, ఎంపీలను అమ్మేశారు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలపై నిరంకుశత్వాన్ని చూపుతోందని మండిపడ్డారు. గ్రూప్ 1 అభ్యర్థులు, విద్యార్థులు కనీసం రౌండ్ టేబుల్‌సమావేశం నిర్వహించుకునే పరిస్థితి కూడా లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కేటీఆర్ మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. 'సీఎం రేవంత్ బెదిరింపులు, ముడుపుల కోసం వేదింపులు తట్టుకోలేక హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు నుంచి ఎల్ అండ్ టీ సంస్థ వైదొలుగుతోంది. గతంలో ఎల్అండ్‌టీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌ను జైల్లో పెడతానని బెదిరించారు. గతంలో వివాదాస్పదమైన ఎమ్మార్ సంస్థ ఆస్తులను కూడా కమీషన్ల కోసం రేవంత్‌రెడ్డి త్వరలో అమ్మబోతున్నారు. పలు కంపెనీలపై గతంలో

- మిగతా 2వ పేజీలో



## సరికొత్త విద్యా విధానాన్ని

# తీసుకొద్దాం

## ఈ విధానం వచ్చే 25 ఏళ్ల వరకు దిశా నిర్దేశం చేసేలా ఉండాలి

- తెలంగాణ విద్యా విధానం ఖరారు కమిటీ సమావేశంలో సీఎం రేవంత్
- భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో బోధన సాగాలి
- ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించాలి
- నిరుపేదలకు మేలు జరగాలి.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలి
- మేధావులు, విద్యావేత్తలు ఈ మేరకు సలహాలివ్వాలన్న ముఖ్యమంత్రి
- మౌలిక వసతులపై ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడి

హైదరాబాద్: రాష్ట్ర విద్యా విధానంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీన్ని సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. సరికొత్త తెలంగాణ విద్యా విధానం తీసు కురావాలన్నది ప్రభుత్వ ఆలోచన అని వెల్లడించారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారిలో జ్ఞానం కొరవడిందని, జ్ఞానం ఉన్న వారికి భాషలో పట్టు లేదని అన్నారు. ఈ రెండూ ఉన్న వారిలో నైపుణ్యం ఉండటం లేదని చెప్పారు. దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నప్పటికీ, ఆ స్థాయిలో విద్యా ప్రమాణాలు మెరుగవ్వడం లేదని చెప్పారు. ఈ కారణంగా ఉద్యోగాలను సొంతం చేసుకోవడంలో యువత వెనుకబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భాష, జ్ఞానం, నైపుణ్యాలు,

- మిగతా 2వ పేజీలో




## గ్రూప్-1 తీర్పుపై డివిజన్ బెంచ్‌కు టిజిపిఎస్‌సి అప్పీల్


# ప్రపంచాన్ని శాసిస్తున్నాం: రాజ్‌నాథ్

## మన కళ్లలో కళ్లు పెట్టి చూసే సాహసం శత్రువులు సైతం చేయలేరు

- ఆపరేషన్ సిందూర్ ఆగలేదు..కొనసాగుతూనే ఉంది.. భారత్ ఏ శక్తి ముందూ తలవంచదు
- విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- పటేల్ ఉక్కుపాదం మోపడంతోనే నిజాం దిగివచ్చాడు: కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్
- మజ్లిస్ నేతలకు కాంగ్రెస్ వంగివంగి దండాలు: కిషన్‌రెడ్డి.. మజ్లిస్‌కు భయపడి విమోచనంపై సర్కార్ వెనుకడుగు: బండి

హైదరాబాద్ : 'భారత్ ఏ శక్తి ముందు తలవంచదు.. భవిష్యత్తులోనూ దించదు ఆపరేషన్ సిందూర్ అరంభం మాత్రమే అంతం కాదు..' అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్నారు. పహల్గాంలో తీవ్రవాదులు

- మిగతా 2వ పేజీలో





## ఇజ్రాయెల్ అధీనంలోకి గాజా

- ఆ నగరంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- ఇప్పటికే 75% భూభాగం స్వాధీనం
- వైమానిక దాడుల్లో పలు భవనాలు నేలమట్టం
- ఉధృతంగా కొనసాగుతున్న భూతల దాడులు
- తీరప్రాంతాలకు వెళ్లిపోతున్న గాజా వాసులు
- రెండేళ్ల యుద్ధంలో 65 వేలకు చేరిన మృతులు



# హైదరాబాద్ కకావికలం

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సర్కార్ సంకల్పం: పిసిసి చీఫ్



## చొరబాటుదారుల కోసం కాంగ్రెస్ యాత్రలా?

- వారి ఓట్లతో ఎన్నికల్లో నెగ్గడానికి కుట్రలు
- కేంద్రమంత్రి అమిత్ షా ఆగ్రహం



వాయిస్ టుడే
గురువారం, సెప్టెంబరు 18, 2025

# ఇజ్రాయెల్ అధీనంలోకి గాజా

**ఆ నగరంపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం**

**ఇప్పటికే 75% భూభాగం స్వాధీనం**

**వైమానిక దాడుల్లో పలు భవనాలు నేలమట్టం**

**ఉధృతంగా కొనసాగుతున్న భూతల దాడులు**

**తీరప్రాంతాలకు వెళ్లిపోతున్న గాజా వాసులు**

**రెండేళ్ల యుద్ధంలో 65 వేలకు చేరిన మృతులు**

గాజా/టెల్అవీవ్, సెప్టెంబరు 17: ఇజ్రాయెల్ వైమానిక దాడులతో పాటు భూతల దాడులు కూడా తోడవడంతో గాజా ధ్వంసమైపోతోంది. బహుళ అంతస్థుల భవనాలు క్షణాల్లో నేలమట్టమవుతున్నాయి. గాజాపై ఇప్పటికే 75 శాతం నియంత్రణ తెచ్చుకున్న ఇజ్రాయెల్ పూర్తి పట్టుకోసం భూతల దాడులు ముమ్మరం చేసింది. దీనికి తోడు గాజా సిటీలో ఇప్పటికీ 3 వేల మంది హమాస్ ఉగ్రవాదులు ఉన్నారని వారిని అంతమొందిస్తేనే తమ లక్ష్యం నెరవేరుతుందంటూ దాడులు కొనసాగిస్తోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోందని ఐక్యరాజ్యసమితి నివేదిక వెలువడినా ఐడీఎఫ్ ఉధృతంగా దాడులు చేస్తోంది. దాడులు విధ్వంసకరంగా మారడంతో గాజా సిటీ నుంచి వేలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని తీరప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. తీర ప్రాంత రహదారి పూర్తిగా వాహనాలతో నిండిపోయింది. సిటీని వీడాలన్న ఐడీఎఫ్ హెచ్చరికలతో ముందుగానే మూడున్నర లక్షల మంది తీరప్రాంతాలకు వెళ్లిపోగా భూతల దాడుల తర్వాత మరో 3 లక్షల మంది గాజా నగరాన్ని విడిచిపెట్టారని సమాచారం. ఇజ్రాయెల్ దాడుల్లో గత రెండేళ్లలో 65,062 మంది పాలస్తీనియన్లు మృతిచెందగా 1,65,697 మంది గాయపడ్డారు. యెమెన్‌లోని హొడైడాలో ఉన్న హౌతీల ఆయుధ స్థావరాలపై ఇజ్రాయెల్ భారీగా వైమానిక దాడులు జరిపింది. దీంతో హౌతీలు తమ గగనతల రక్షణ వ్యవస్థను క్రియాశీలం చేశారు. ఈ కారణంగా ఇజ్రాయెల్ విమానాలు తికమకపడి వెనుతిరిగాయని హౌతీల అధికార ప్రతినిధి ప్రకటించారు. ఆ తర్వాత హౌతీలు ఇజ్రాయెల్‌పైకి రాకెట్లు ప్రయోగించడంతో జెరుసలెంతో పాటు టెల్ అవీవ్‌లో సైరన్లు మోగాయి. హౌతీల రాకెట్లను కూల్చేశామని ఐడీఎఫ్ ప్రకటించింది. గాజాపై భారీ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలని యూరోపియన్ యూనియన్ యోచిస్తోంది. అయితే ఏకాభిప్రాయం కుదరడం లేదు. జర్మనీ, హంగేరీ, చెక్ రిపబ్లిక్ వంటి దేశాలు వ్యతిరేకిస్తుండగా స్పెయిన్, ఐర్లాండ్ దేశాలు ఆంక్షలను సమర్థిస్తున్నాయి. మరోవైపు తమపై ఆంక్షలు విధించాలన్న ఈయూ యోచనను ఇజ్రాయెల్ తప్పుబట్టింది.

# చొరబాటుదారుల కోసం కాంగ్రెస్ యాత్రలా?

న్యూఢిల్లీ: విపక్ష కాంగ్రెస్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిప్పులు చెరిగారు. చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా ఆ పార్టీ యాత్రలు చేస్తోందని మండిపడ్డారు. చొరబాటుదారుల ఓట్లతో ఎన్నికల్లో నెగ్గాలని కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రధాని మోదీ 75వ జన్మదినం సందర్భంగా బుధవారం ఢిల్లీలోని త్యాగరాజ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలో 17 ప్రజా సంక్షేమ పథకాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ తీరును తప్పుపట్టారు. దేశ పౌరులపై కాంగ్రెస్‌కు, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఏమాత్రం విశ్వాసం లేదని విమర్శించారు. అందుకే చొరబాటుదారులకు అండగా నిలుస్తున్నారని, వారిని ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఓటర్ల జాబితాల్లో చొరబాటుదారులు ఎప్పటికీ ఉండాలన్నదే కాంగ్రెస్ విధానమని ఆక్షేపించారు. మనదేశంలోకి అక్రమంగా వలస వచ్చిన వారికి ఓట్ల హక్కు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల్లో నెగ్గడానికి అక్రమ వలసదారులకు అండగా నిలుస్తారా? ఇదెక్కడి చోద్యం అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో ఓటర్ల జాబితాల ప్రక్షాళన కోసం ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియకు బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు అమిత్ షా స్పష్టంచేశారు. బిహార్‌లో కాంగ్రెస్ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రపై విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితా నుంచి చొరబాటుదారుల పేర్లను తొలగిస్తే తప్పేమిటని అన్నారు. దేశ సరిహద్దులను మోదీ ప్రభుత్వం కాపాడుతోందని చెప్పారు. మన సరిహద్దులను అతిక్రమించాలని చూసిన శత్రువులపై సర్జికల్, వైమానిక దాడులు చేసినట్లు గుర్తుచేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం నేర్పామని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో 2027 నాటికి మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం ఖాయమని అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. ఇకపై స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం ఇప్పటిదాకా ఎన్నో విజయాలు సాధించిందని, దేశ ప్రజలు వాటిని ఎప్పటికీ మర్చిపోలేరని వెల్లడించారు. మోదీ పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి లభించిందని గుర్తుచేశారు.

# గ్రూప్-1 తీర్పుపై డివిజన్ బెంచ్‌కు టిజిపిఎస్‌సి అప్పీల్

హైదరాబాద్: గ్రూప్ 1 తీర్పుపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు సింగిల్ బెంచ్ వెల్లడించిన తీర్పుపై టిజిపిఎస్‌సి డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. గ్రూప్ 1 ఫలితాలపై నమోదైన పిటిషన్లను విచారించిన ధర్మాసనం జనరల్ ర్యాంకింగ్ జాబితా రద్దు చేయాలని, పేపర్లు తిరిగి మూల్యాకనం చేయాలని, కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించాలని తీర్పు చెప్పిన విషయం విధితమే. ఈ తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించిన టిజిపిఎస్‌సి బుధవారం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. కాగా, డివిజన్ బెంచ్‌లో అనుకూలంగా లేని పక్షంలో సుప్రీం కోర్టుకు సైతం వెళ్లేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్రూప్ 1 తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో టిజిపిఎస్‌సి అప్పీల్‌కు వెళ్లడం గ్రూప్ 1 పరీక్షల అంశం ఉత్కంఠంగా మారింది.

# సరికొత్త విద్యా విధానాన్ని తీసుకొద్దాం

క్రీడల మేళవింపుతో విద్యా బోధన సాగాలని, వచ్చే 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశా నిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని ఆకాంక్షించారు. డిసెంబర్ 9వ తేదీన ఆవిష్కరించనున్న 'తెలంగాణ రైజింగ్%-%2047'లో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు నేతృత్వంలో రాష్ట్ర విద్యా విధానం ఖరారుకు ఏర్పాటు చేసిన కమిటీతో బుధవారం సీఎం భేటీ అయ్యారు. విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో తన అభిప్రాయాలు వెల్లడించారు. 'విద్యా రంగం అభివృద్ధికి ఇప్పటివరకు జరిగిన కృషిపై ఏమాత్రం సంతృప్తి లేదు. ఈ రంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ప్రభుత్వ స్కూళ్లల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయి. ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయి. నర్సరీకి ప్రైవేటు పాఠశాలల్లో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడటం లేదు. విద్యార్థుల రాకపోకలకు వీలుగా ఉంటుందని, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలి. ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకూ ప్రక్షాళన అవసరం. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి..' అని ముఖ్యమంత్రి సూచించారు. 'ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకోవాలి. విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలి. రాష్ట్రంలోని నిరుపేదలకు మేలు జరిగేలా కొత్త విద్యా విధానం ఉండేందుకు మేధావులు సలహాలివ్వాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల పేరిట విద్యార్థులను చిన్నతనం నుంచే వేరు చేస్తున్నాం. దానిని రూపుమాపి అంతా ఒకటే అనే భావన కలిగించాలి. విద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు ఉండాలి. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలి..' అని సీఎం చెప్పారు. 'ప్రభుత్వం కూడా ఈ దిశగా కృషి చేస్తోంది. విద్యార్థుల సంఖ్యకు సరిపడా టీచర్లు ఉండాలన్న లక్ష్యంతోనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాం. బదిలీలు, పదోన్నతులు కల్పించాం. యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. దేశంలో ఐటీఐలు ప్రారంభించినప్పుడు ఉన్న డీజిల్ ఇంజిన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. మేము అధికారంలోకి వచ్చాక ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు అందించే కోర్సులను తెచ్చాం. సరికొత్త విద్యా విధానం ఏర్పాటుకు ఎంత నిధులైనా వెనుకాడబోం. ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మౌలిక వసతులు, ప్రమాణాల మెరుగుకు ఖర్చు చేయాలని నిర్ణయించాం. విద్యపై చేసే వ్యయాన్ని ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నాం. విద్యా విధానంలో సిలబస్ రూపకల్పన, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం..' అని రేవంత్ అన్నారు. 'విద్యా విధానం కమిటీ చైర్మన్ కె.కేశవరావు మాట్లాడుతూ..విద్యాలయాల్లో విద్యార్థి కేంద్రంగా, నాణ్యతకు పెద్ద పీట వేసేలా బోధన ఉండాలన్నారు. ఏకీకృత బోధన విధానం వల్లే తెలంగాణ విద్యారంగంలో మార్పు సాధ్యమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి చెప్పారు. ధనిక, పేద తారతమ్యం లేని, కులమతాల ప్రస్తావన లేని విద్యాలయాల ఏర్పాటు అవసరమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని, ప్రతి తరగతికీ గది, ఉపాధ్యాయుడు ఉండాలని మరో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సూచించారు. ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐవీ సుబ్బారావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ శాంతాసిన్హా, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, సీఐఐ శేఖర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, అక్షర వనం మాధవరెడ్డి, ప్రొపెసర్ గంగాధర్, విశ్రాంత ఐఏఎస్‌లు మిన్నీ మాథ్యూ, రంజీవ్ ఆచార్య, తదితరులు నూతన విద్యా విధానంపై తమ అభిప్రాయాలు తెలియజేశారు. సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, దేవసేన, కృష్ణ ఆదిత్య, నవీన్ నికొలస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని శాసిస్తున్నాం: రాజ్‌నాథ్



మన భారతీయులను మతం అడుగుతూ చంపారని ఆయన తెలిపారు. దానికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో మన సైనికులు తీవ్రవాది మసూద్ అజర్‌ను మట్టుబెట్టారని, స్థావరాలను ధ్వంసం చేశారని ఆయన చెప్పారు. మన సైనికులు చాటిన సత్తాను ప్రపంచం అంతా ఆసక్తిగా గమనించిందని ఆయన తెలిపారు. దేశంలో ఎన్ని విభేదాలు ఉన్నా దేశం విషయంలో అందరూ కలిసి ఒకే మాటపై ఉంటామని, దేశ రక్షణ, భద్రత విషయంలో ఏకతాటిపై ఉంటామన్నారు. మన దేశం ఇప్పుడు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగిందని ఆయన తెలిపారు. నాడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్లే నిజాం తన ఓటమిని అంగీకరించి లొంగి పోయాడని ఆయన చెప్పారు. దీంతో భారత్‌లో హైదరాబాద్ రాజ్యం విలీనమైందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలో నడుస్తామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. జాతీయ సమర్థతను దెబ్బ తీసే కుట్రలను తిప్పికొడతామన్నారు. పటేల్ కన్న కలలకు అనుగుణంగానే ప్రధాని నరేంద్ర మోడి పాలన సాగుతున్నదని ఆయన చెప్పారు. భారత్‌ను ఎవరూ తక్కువ అంచనా వేయవద్దని కళ్లలో కళ్ళు పెట్టి చూసే సాహసాన్ని శత్రువులు చేయలేరని అన్నారు.

**తెలుగులో నమస్కారం..**

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తొలుత తెలుగులో 'అందరికీ నమస్కారం, జోహార్ తెలంగాణ' అని చెప్పి ఆ తర్వాత హిందీలో ప్రసంగాన్ని ప్రారంభించారు.

**త్యాగధనుల ఫలితమేః కేంద్ర మంత్రి షెకావత్**

కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రసంగిస్తూ ఎంతో మంది త్యాగాల ఫలితంగా, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ ఉక్కు పాదం మోపడంతో నియంత నిజాం దిగి వచ్చాడని అన్నారు. తన కుటుంబ సభ్యులు కూడా నాడు నిజాంకు వ్యతిరేకంగా పోరాడారని ఆయన చెప్పారు.

**మజ్లీస్ నేతలకు వంగి, వంగి దండాలా?: కిషన్ రెడ్డి గరం**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ మజ్లీస్ నేతలకు భయపడి చరిత్రను వక్రీకరిస్తున్నారని, విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరిపేందుకు జంకుతున్నారని విమర్శించారు. మజ్లీస్ నేతలకు వంగి, వంగి దండాలు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. మూడేళ్ళ తర్వాత అధికారంలోకి రాగానే అధికారికంగా జరుపుకుందామని ఆయన తెలిపారు. ఖాసీం రజ్వీ నేతృత్వంలో మజ్లీస్ వారి ఆగడాలు జరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం గురించి పాఠ్యాంశాల్లో చేర్చలేదని ఆయన విమర్శించారు. కర్నాటకలో అధికారికంగా విమోచన దినోత్సవాన్ని నిర్వహించినప్పుడు మన వాళ్ళకు ఏమి రోగం వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

**కేంద్ర మంత్రి బండి ధ్వజం**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రసంగిస్తూ ఒక పార్టీ మెప్పు కోసం హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని పరోక్షంగా మజ్లీస్ పార్టీని దుయ్యబట్టారు. ఓటు బ్యాంకు రాజకీయాలు జరుగుతున్నాయని విమర్శించారు. బిజెపి అధికారంలోకి రాగానే బ్రహ్మాండంగా జరుపుకుందామని ఆయన తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో మహిళలపై అత్యాచారాలు జరిగాయని, అర్ధనగ్నంగా ఊరేగించారని, ఉర్దూ బలవంతంగా నేర్చుకోవాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. పరకాలలో జాతీయ జెండా ఎగుర వేసిన వారిని చంపారని ఆయన తెలిపారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం రోజే ప్రధాని నరేంద్ర మోడి జన్మదినం కావడం, విశ్వకర్మ జయంతి కూడా ఉండడం సంతోషకరమని అన్నారు. బిజెపి సహకారం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడి 12 లక్షల కోట్ల రూపాయలు విడుదల చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వివరించారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉదయం 9 గంటలకు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుని సర్దార్ పటేల్ విగ్రహానికి, హైదరాబాద్ విమోచన అమర వీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఆర్మీ వాహనం (ఓపెన్ టాన్ జీప్)పై నిలుచొని సైనిక బలగాల పరేడ్‌లో పాల్గొన్నారు. అనంతరం వివిధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తెలంగాణ కళారూపాలను తెలియజేసే మంగళవాయిద్యాలు, నాద స్వరం, కోలాం, బాంద్రీ, లంబాడి, బోనాలు, మద్వ, కొమ్మ కోయ, గుస్సాడి కళాకారుల ప్రదర్శనను కేంద్ర మంత్రులు వీక్షించారు.

# రాష్ట్రంలోని అన్నివర్గాలను ప్రభుత్వం వేధిస్తోంది


ఉన్న కేసులను అడ్డుపెట్టుకుని రేవంత్‌రెడ్డి సెటిల్‌మెంట్లు చేసుకోవడంతోపాటు కంపెనీల నుంచి ముడుపులు తీసుకుంటున్నారు'అని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన రీజినల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) అలైన్‌మెంట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిన మార్చుతుండటంతో వేలాది మంది రైతులు భూములు కోల్పోతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఫోర్త్ సిటీ దగ్గర ఉన్న తమ భూముల కోసం అలైన్‌మెంట్, ట్రిపుల్ ఆర్ స్వరూపాన్ని మార్చేశారని ఆరోపించారు. 'ట్రిపుల్ ఆర్‌కు, ఫోర్త్ సిటీకి మధ్యలో వేస్తున్న రోడ్డు కేవలం రేవంత్ రెడ్డి, జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యుల భూముల కోసమే. ఈ రోడ్డు వెంబడి అనేక మంది నుంచి భూములు కొనుగోలు చేసి ఇప్పటికే రేవంత్ కుటుంబం ఒప్పందాలు చేసుకుంది. ఆయన హైదరాబాద్‌లోని భూములన్నింటినీ అమ్ముతున్నారు. రాష్ట్రంలో రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికినా సీఎం, ఈగల్ టీమ్‌కు సమాచారం లేదు. హైడ్రా మంచి ఫలితాలు ఇస్తే వర్షం వచ్చినప్పుడు హైదరాబాద్ నగరం ఎందుకు మునిగిపోతోంది'అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎంపీలను అమ్మేసిన రేవంత్..: ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎనిమిది మంది ఎంపీలను రేవంత్‌రెడ్డి గొర్రెల్లా అమ్మేశారని కేటీఆర్ ఆరోపించారు. ఆయన ముమ్మాటికీ బీజేపీ మనిషే అని అన్నారు. 'రాష్ట్రంలో అద్భుత పాలన ఉంటే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి వెంటనే ఉప ఎన్నికలు పెట్టాలి. కనీసం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేనంత బలహీనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. బీసీ రిజర్వేషన్ల విషయంలో రేవంత్ మాట మార్చి రాహుల్ గాంధీకి ప్రధాన మంత్రి పదవితో ముడిపెడుతున్నాడు. తీన్మార్ మల్లన్నతో సహా ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంది. గ్రూప్ 1 ఉద్యోగాలు రూ.3 కోట్ల చొప్పున అమ్ముకున్నారని అభ్యర్థులే చెప్తున్నారు. గ్రూప్ 1 పరీక్షలో అవినీతిపై బీజేపీ ఎందుకు మౌనంగా ఉంది? యువతతో పెట్టుకుంటున్న రేవంత్ రెడ్డికి పతనం తప్పదు'అని కేటీఆర్ హెచ్చరించారు.

**కాళేశ్వరంపై బీజేపీ, కాంగ్రెస్ రాజకీయం**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ కలిసికట్టుగా చిల్లర రాజకీయం చేస్తున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత ఏనుగు రాకేశ్‌రెడ్డి రూపొందించిన కాళేశ్వరం డాక్యుమెంటరీని తెలంగాణ భవన్‌లో బుధవారం కేటీఆర్ విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోతే హైదరాబాద్‌కు గోదావరి జలాల తరలింపు ఎలా సాధ్యమని అసెంబ్లీలో ప్రశ్నిస్తే సర్కారు వద్ద సమాధానం లేదని ఎద్దేవా చేశారు. ట్రిపుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న వికారాబాద్ జిల్లా రైతులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సర్కార్ సంకల్పం: పిసిసి చీఫ్

హైదరాబాద్ : కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ప్రకాశం హాలులో జరిగిన మహిళా సాధికారత సమావేశానికి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పరంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి కార్పోరేషన్ల నుంచి కుట్టు మిషన్ల ఇప్పించేందుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు మదర్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఇలాంటి సంస్థలను నడిపించడం అంత తేలికైన విషయమేమీ కాదని ఆయన తెలిపారు. హైదరాబాద్ విలీనం రోజున ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టినందుకు అభినందిస్తున్నానని అన్నారు. జనహిత పాదయాత్రలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల, మహిళల కళ్ళలో చూసిన ఆనందం గురించి తాను మాటల్లో చెప్పలేనని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ఆయన చెప్పారు. చదువుకున్న వారి జీవితం కలర్ టీవీ వంటిదని, నిరక్షరాస్యుల జీవితం బ్లాక్ అండ్ వైట్ వంటిదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.



# హైదరాబాద్ కకావికలం

నగరం మరోసారి తడిసిముద్దయింది. బుధవారం రాత్రి కుంభవృష్టి బీభత్సం సృష్టించింది. అర్ధరాత్రి వరకు ఏకధాటిగా ఐదు గంటలపాటు కురిసిన భారీ వర్షంతో నగర జనజీవనం అతలాకుతలమైంది. ఆకాశానికి చిల్లుపడిందా? అన్నట్లుగా కురిసిన వర్ష ఉద్ధృతితో నగర వాసులు బెం బేలెత్తిపోయారు. వర్షం దాటికి నిమిషాల వ్యవధిలోనే రోడన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు అపార్ట్‌మెంట్లతోపాటు ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. ప్రధాన రహదారులపై మోకాళ్ల లోతు నీరు వచ్చి చేరగా, డ్రైనేజీ, ఓపెన్ నాలాలు పొంగిపొర్లాయి. మెట్రో స్టేషన్, బ్రిడ్జిల కింద భారీగా నీరు చేరింది. పలు ప్రాంతాల్లో వరద నీటి ధాటికి వాహనాలు కొట్టుకుపోయాయి.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**వేడుకలు నిర్వహించ వద్దని కార్యకర్తలకు, అభిమానులకు విజ్ఞప్తి..**

**నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థించండి..**

**పుట్టిన రోజున సన్నిహితులతో కలిసి తిరుమల పర్యటన..**



పటాన్చెరు : ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడంలేదని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ప్రకటనలో తెలిపారు. తన పెద్ద కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 19న ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు నియోజకవర్గం ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు.

ఈ నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని.. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కోరారు. కుల మతాలకు అతీతంగా.. నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆప్యాయత, ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



# విశ్వకర్మ జయంతి మహోత్సవాల్లో పాల్గొన్న పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : బీహెచ్ఈఎల్ టౌన్షిప్ లోని విశ్వకర్మ దేవాలయం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తెల్లపూర్లోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వకర్మ మహర్షి సృష్టి కర్తగా, శిల్పకళ, వాస్తు శాస్త్రం, యంత్రాంగాల సృష్టికి ప్రతీకగా భావించబడతారని తెలిపారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా శిల్పులు, వృత్తిదారులు, కర్మచారులు, కార్మిక వర్గం ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సమాజంలో ఉన్న ప్రతి వృత్తిదారునికి, కర్మచారులకు గౌరవం, ప్రోత్సాహం అందించడం అవసరమని, వారందరూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి , మాజీ కౌన్సిలర్లు, విశ్వకర్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కలిసిన చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం లో పాల్గొని తదుపరి భారత్ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన%శీ% పురస్కరించుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో పాల్గొని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.



# జగద్గిరిగుట్టలో శ్రీ భగవాన్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17( వాయిస్ టుడే) శ్రీ శ్రీ శ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతిలి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 126 డివిజన్ జగద్గిరిగుట్ట రింగ్ బస్తి పరిధిలో శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ భగవాన్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖః సంతోషాలతో, ఉండాలని కొనియాడిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వన్నీరు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, రషీద్, రవీందర్, శ్రీనివాస్ చారీ, పిల్లి ఆంజనేయులు, బుచ్చి రెడ్డి, వేణు గౌడ్, ఆర్ .కె , అఖిల్, మహిళ అధ్యక్షురాలు స్వాతి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలోని శ్రీ గాయత్రీ విశ్వకర్మ శివాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవానుని యజ్ఞమహోత్సవ వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ పనులను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో పనులు ప్రారంభించి పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, అధ్యక్షులు రాజేశ్వర చారి, ఫౌండర్స్ రాజేష్ చారీ, బీష్మ చారీ, ఉపాధ్యక్షులు నరసింహ చారీ, ఆశా కుమారి, శ్రీకాంత్ చారీ, నాగాబ్రమ్మం, సలహాదారులు నాగేశ్వర్రావు, ప్రధాన కార్యదర్శి రాములు చారీ, సత్యనారాయణ, భరత్ కుమార్ చారీ, సాయికృష్ణ, కోటయ్య, కళ్యాణి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17( వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) 130 డివిజన్ అపురూప కాలనీ మెయిన్ రోడ్ పరిధిలో డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించి విన్నపించగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లి స్పెషల్ ఫండ్స్ ద్వారా డ్రైనేజీ కొరకు రూ.13,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించి . డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు తిప్పారెడ్డి, సెక్రటరీ రమణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణ్, చందు, వీరేశ్ గుప్తా, డివిజన్ జనరల్ సెక్రెటరీ నాగిరెడ్డి, కోశాధి కారి భాస్కర్ రెడ్డి, కాలనీ సొసైటీ సభ్యులు గణేషన్, సీతారాం రెడ్డి, అంజిరెడ్డి, ఆకుల కృష్ణ, దయాకర్ రెడ్డి, రాజు చారి, సురేందర్ రెడ్డి, ఇన్నయ్య రెడ్డి, ఆదినారాయణ, మోహన్ రావు, రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు యాసిన్ గఫార్, మహిళ అధ్యక్షురాలు తులసి, శైలజ, నాగ శిరోమణి, ప్రసన్న,యూత్ నాయకులు శ్యామ్, జానీ, హరి, వాసు పాల్గొన్నారు.



# పూర్తి స్థాయిలో ఫీజు బకాయిలు విడుదల చేయాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

నారాయణగూడ : సెప్టెంబర్ 17బీ( వాయిస్ టూ డే): ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నారాయణగూడ లో విద్యార్థులతో కలిసి చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంలో ఆర్ కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బకాయిలు 8 వేల కోట్లు ఉంటే , రాష్ట్ర ప్రభుత్వం కంటి తుడుపుగా 6 వందల కోట్లు విడుదల చేస్తామని చెప్పడం సరికాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని , కళాశాలల యాజమాన్యాలు సమ్మెను విరమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. బకాయిల కారణంగా ఎస్సి , ఎస్టీ , బిసి విద్యార్థులు ఉన్నత చదువుకు దూరమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం కూడా పెద్ద మనసు చేసుకొని , పూర్తి స్థాయిలో బకాయిలు చెల్లించాలన్నారు. విద్యార్థులు శాంతియుతంగా నిరసనను తెలపాలని ఆర్ కృష్ణయ్య సూచించారు. అలాగే గ్రూప్ 1 అభ్యర్థుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పంతానికి పోకుండా , వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ , రాజేందర్ , భాస్కర్ , రవి యాదవ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముంబా అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు "జాబిలమ్మ జాణ" వీడియో సాంగ్

బషీర్ బాగ్ : సెప్టెంబర్ 17 ( వాయిస్ టుడే ): కిన్ని మ్యూజిక్ స్టూడియోస్ వారు రూపొందించిన "జాబిలమ్మ జాణ" వీడియో సాంగ్ పుణె లోని జాతీయ చలనచిత్ర అభివృద్ధి మండలి (NFDC) ఆధ్వర్యంలో జరగనున్న ముంబా అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎంపికైంది. ఈ నెల 25న పుణెలోని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆడిటోరియంలో ఈ గీతాన్ని ప్రదర్శించనున్నారు అని గీత రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలిపారు. ఈ వీడియోలో వంశీకృష్ణ మరియు యమునా తారక్ నటించగా, చక్రి సిద్ధు నృత్యరీతులు సమకూర్చారని పేర్కొన్నారు. తనీష్ ముత్తింటి దర్శకత్వంలో నీరజ్ పిల్లి ఛాయా గ్రహణం మరియు ఎడిటింగ్ చేసారన్నారు. తాము రచించిన పాట అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎంపిక కావడం యూనిట్ సభ్యులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రచయిత కిషోర్ కుమార్ రెడ్డి ఏనుగు టెక్నీషియన్స్ ని నటీనటులను అభినందించారు.



# జాతీయ పథాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17( వాయిస్ టుడే): తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో తెలంగాణ విమోచన దినోత్సవ%శీ% పురస్కరించుకొని జాతీయ పథాకాన్ని ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,నార్లకాంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,ప్రభాకర్ రెడ్డి,పోల గంగాధర్,పాపయ్య దొర, పద్మా రెడ్డి,అంజయ్య,వీరేశం,శ్రవణ్ బోస్, మహేష్, వెంకట్, క్రాంతి, మహేందర్, శ్రవణ్,మూర్తి,శివ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17( వాయిస్ టుడే): మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . అనంతరం జాతీయ గీతాలపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన నియోజకవర్గం ప్రజలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద మరియు పలువురు నియోజకవర్గం పార్టీ నాయకులు, యువకులు, ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది..

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్లో... తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటోంది. 1948లో హైదరాబాద్ రజాకారుల పాలన ముగిసి, హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయింది. రాష్ట్ర ప్రభుత్వం "ప్రజా పాలన %-% ప్రజల కోసమే" అనే నినాదంతో పథకాలు, సేవలు ప్రజలకు చేరవేయడంపై దృష్టి పెడుతుంది. ప్రజలకు దగ్గరగా ప్రభుత్వ సేవలు అందించడం. గ్రామ, వార్డు స్థాయిల్లో ప్రజా సమస్యలు వినడం.

సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చూడడం. ప్రజల పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం. సొంటిరెడ్డి పున్నారెడ్డి, మాజీ టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు, శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ సిఎఫ్ఆర్డి లో స్పీక్ స్మార్ట్పై రెండు రోజుల ఉచిత శిక్షణ

సికింద్రాబాద్: సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) ఓయూలోని సిఎఫ్ఆర్డి స్పీక్ స్మార్ట్ పై రెండు రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. సి ఎఫ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ విజయచరణ్ మొదటిరోజు కార్యక్రమానికి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కమ్యూనికేషన్, వ్యక్తుల మధ్య నైపుణ్యాలను పెంచడం, పోటీ ప్రపంచంలో ప్రాథమిక నైపుణ్యత లో శిక్షణ ఇస్తుందన్నారు. ఈ నైపుణ్యాలను నిర్మించడం ద్వారా విద్యార్థి యొక్క విశ్వాస స్థాయిలు, స్పష్టత, ప్రజా ప్రసంగాన్ని సమర్థంగా అందించడం నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సూర్యవల్లి, సిబ్బందిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 18 సెప్టెంబరు 2025

# పేదోడి ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ : నీలం మధు ముదిరాజ్

**3.25 లక్షల విలువగల CMRF చెక్కుల అందజేత..**

**కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో పేదల ఆరోగ్యం కోసం వేల కోట్లు ఖర్చు..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పేదోడికి సీఎం సహాయనిధి ఆరోగ్య, ఆర్థిక భరోసా కల్పిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులు ఇస్నాపూర్ మున్సిపాలిటీ–తిప్పగుడిసే సుజాత (60,000), కరణం మంజుల (60,000/–),తిప్పగుడిసే నవీన్(30,000), చిట్కుల్ పరిధిలోని మన్నే వెంకటేష్ (60,000), బొల్లారం మున్సిపాలిటీ – రెడ్డి లక్ష్మణ్ రావు (60,000), గుమ్మడిదల మున్సిపాలిటీ – తుడుం రాజమ్మ (?55,000/–) మొత్తం 3,25,000/– విలువగల %జవీ=ఖీ% చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు %జవీ=ఖీ% ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు వారి కుటుంబీకులు, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాతమహేందర్ రెడ్డి, దానయ్య, ముత్తంగి అశోక్, తుడుం శ్రీనివాస్, గారెల మల్లేష్, మన్నె రఘు, భిక్షపతి రెడ్డి, గోపాల్, గారెల శ్రీనివాస్, దశరథ్, అనిల్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## కంటి సంరక్షణ కోసం విన్ విజన్‌తో గీతం అవగాహన

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : గీతం కమ్యూనిటీకి నాణ్యమైన కంటి సంరక్షణ ప్రయోజనాలను అందించడానికి హైదరాబాదులోని విన్ విజన్ ఐ హాస్పిటల్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, గీతం, హైదరాబాదు ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు, గ్లాకోమా, కంటి శుక్లం, రెటీనా స్క్రీనింగ్ లతో సహా వార్షిక సమగ్ర కంటి పరీక్షలు విన్ విజన్ వైద్యుల బృందం చేపట్టనుంది. శస్త్రచికిత్సలు, ఇతరత్రా చికిత్సలు, కళ్లద్దాలు, మందులను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వాస్తవ రుసుములో ప్రత్యేక తగ్గింపు ఇవ్వనున్నారు. అంతేగాక, కంటి ఆరోగ్య అవగాహనపై కూడా విన్ విజన్ వైద్యులు దృష్టి పెడతారు. అందులో భాగంగా, గీతం ప్రాంగణంలోనే స్క్రీనింగ్ క్యాంపులు, డిజిటల్ ఐ స్ట్రెయిన్, కంటి సంరక్షణ, మెరుగైన దృష్టి వంటి వాటిపై చర్చాగోష్ఠులు, కార్యశాలలు నిర్వహిస్తారు. గీతం ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, మానవ వనరుల విభాగం ప్రతినిధి, అకడిమక్స్ విభాగం అధికారులతో కలిసి ఈ ఒప్పంద పత్రాలను అందుకున్నారు. విన్ విజన్ తరపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కిన్నెర నిమ్మగడ్డ ప్రాతినిధ్యం వహించారు.



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవని నిర్వహించిన కమిషనర్ వెంకట కిషన్ రావు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చేరు నియోజక వర్గం పరిధి లోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఆవరణలో మహాత్మా గాంధీ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూల దండలు వేసి మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు జాతీయ గీతాన్ని ఆలపించారు, అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలకు తెలంగాణ ప్రజా పాలన శుభాకాంక్షలు అని అన్నారు, జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ఇస్నాపూర్,చిట్కుల్, రుద్రారం, లక్డారం గ్రామాల ప్రజలు ప్రతినిధులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ లో గ్రామ అభివృద్ధిలో అందరి సహకారంతో ముందుకెళ్తామని గ్రామ ప్రజలకు ఏ అవసరం వచ్చిన మనమందరం కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమీషనర్ వెంకట కిషన్ రావు , RO పృధ్వి, RI ప్రవీణ్, RI మాధురి, DEE నర్సింహా రాజు, రాజకుమార్,వరుణ్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నాచారం డివిజన్ లో ఘనంగా జరిగిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

నాచారం, (వాయిస్ టుడే):ప్రపంచ నేత, దేశప్రధాని భారత దేశ ప్రతిష్టని ప్రపంచంలోనే అగ్రస్తానానికి తీసుకువెళ్లిన జన నేత శ్రీ నరేంద్రమోడీ గారి 75 వ జన్మదిన వేడుకలు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, రాజి రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,అన్వర్, గంధమల్ల గోపి, వేణుగోపాల్, క్రాంతికుమార్, చారీ,సురేష్, సుభాష్, మంజులవాణి, అరుణ,కళావతి లావణ్య, పార్వతి, కాలనీ వాసులు మీసాల యాదగిరి, తెలిఫోన్ యాదగిరి,వేముల యాదయ్య, వేముల ముత్యాలు, కోటి,సాబెర్ భాయ్, కనకయ్య, గణేష్ సింగ్ సురేష్, మరియమ్మ, నర్సమ్మ, విజయలక్ష్మి,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

## విశ్వకర్మ మహా యజ్ఞంలో పాల్గొన్న ముద్దం

కంటోన్మెంట్:, సెప్టెంబర్ 17: (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోనీ శ్రీ విరాటు విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా విశ్వకర్మ జెండాను ఎగరవేశారు. అనంతరం బాలనగర్ డివిజన్ లోని శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞోత్సవ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై, స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్ భాయ్, మహేందర్ యాదవ్, విశ్వకర్మ సంఘం సభ్యులు నాగారం శివకుమార్, పిడిచిట్టి పందరి చింతామణి, నరేందర్, కోదండగారి రామాచారి, కడియాల వెంకటరాజా చారి, కూచా గారి, నరసింహ చారి, గురుగోజు సుబ్రమణ్య చారి, వాణి, బోనాల నాగచారి, సేవా సమితి సభ్యులు కాషా రెడ్డప్ప చారి, షామీర్ పేట్ గోవింద చారి, సుధాకర్ చారి, వేణుగోపాల్, గణేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.





## భారీ వర్షంతో నదిలా తలపిస్తున్న పలు కాలనీలు



నాచారం (వాయిస్ టుడే): హైదరాబాద్ మహానగరంలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది దీంతో కాలనీలన్నీ జలమయమయ్యాయి... సికింద్రాబాద్ నియోజకవర్గం లోని లాలాపేట్ ఇంద్రానగర్ సత్య నగర్ చంద్రబాబు నాయుడు నగర్లో భారీ వర్షం కురిసింది దీంతో కాలనీలన్నీ నదిలా తలపిస్తున్నాయి కాలనీవాసులు భయ భ్రాంతులకు గురయ్యారు.. ఎటు చూసినా వర్షపు నీరు ప్రవహించడంతో ఇక్కడ మాన్యువల్ ఉన్నదో తెలియక కాలనీ వాసులు అయోమయ స్థితిలో ఉన్నారు వెంటనే అక్కడికి చేరుకున్న పబ్లిక్ వెల్ఫేర్ సభ్యులు నేతికర్ మహేష్ కాలనీ పరిస్థితిని పర్యవేక్షించి వెంటనే జిహెచ్ఎంసి అధికారులకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు సమాచారాన్ని అందించారు కాలనీవాసులకు అండగా ఉండమని హామీ ఇచ్చారు మహేష్.

## రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



కంటోన్మెంట్: సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి) కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఎమ్మెల్యే శ్రీ గణేష్ వినతి పత్రాన్ని అందజేశారు. కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయాలి లేని పక్షంలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా కంటోన్మెంట్ కు ఎన్నికలు నిర్వహించకపోవడం మూలంగా పాలన కుంటుపడిందని అన్నారు. కంటోన్మెంట్ లో పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో భూ బదలాయింపు చేసి పక్కా ఇళ్లను నిర్మించేందుకు తోడ్పాటు అందించాలని విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డుకు చెల్లించాల్సిన సర్వీస్ ఛార్జీల రూపంలో ఉన్న 1000 కోట్ల రూపాయలను విడుదల చేయడం మూలంగా అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.








# ఆరోగ్యకరమైన పోటీలో విలువలను ప్రదర్శించిన విద్యార్థులు

## ఘనంగా ప్రారంభమైన పి.వై.పి నెట్‌వర్క్ స్కేటింగ్ ఫెస్ట్ - 2025

హైదరాబాద్, సెప్టెంబర్ 17: హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి లోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్స్ (పి.వై.పి) ఇంటర్నేషనల్ స్కూల్స్ నెట్‌వర్క్ స్కేటింగ్ ఫెస్ట్ 2025-26 ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని 12 ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలను డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్ ప్రారంభించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి తో విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహపూరితంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ 12 పి.వై.పి ఇంటర్నేషనల్ స్కూల్స్ నుండి 225 మంది స్కేటర్లు పాల్గొన్న పోటీలలో విద్యార్థులు వివిధ విభాగాలలో ఉత్సాహంగా మరియు దృఢ సంకల్పంతో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారని అన్నారు. విద్యార్థులు తమ స్కేటింగ్ నైపుణ్యాలను మాత్రమే కాకుండా జట్టుకృషి, పట్టుదల మరియు ఆరోగ్యకరమైన పోటీ విలువలను కూడా ప్రదర్శించడానికి పి.వై.పి ఒక వేదికను అందిస్తుందని, దీన్ని అవకాశంగా తీసుకొని యువ అథ్లెట్లు రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయంగా పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేతలకు పతకాలను, ప్రశంశ పాత్రలను వేణు గోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భారత్ కుమార్, పి.వై.పి కో ఆర్డినేటర్ యాచ్నః బొబ్బిలి, స్పెషలిస్ట్ స్కేటింగ్ కొచ్చేస్ నూర్, దేవాన్ష మెహతా, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మూసాపేట్ బీజేపీ నాయకులు

కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ధీరత్వం తెలంగాణ ప్రజల పోరాటాలకు బలమై, నిజాం పాలనకు చరమగీతం పాడిన 1948 సెప్టెంబర్ 17న జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంతో కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మోతి నగర్ వార్డ్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రజలకు ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థాన విముక్తి పొందిన పవిత్ర దినం. నిజాం పాలనలో కాసిం రిజ్వీ కట్టుకున్న జాతీయ శత్రుత్వ భావాలు, తెలంగాణ ప్రజల మానప్రాణాలతో చెలగాటాలు ఆడిన దుర్మార్గాలను మనం మరచిపోలేం. బతుకమ్మ వంటి మా సంస్కృతిక పండుగను ఆడపడుచుల్ని అవమానపరిచి అణచివేసిన దారుణాన్ని గుర్తుచేసుకుంటే మన హృదయాలు తల్లడిల్లుతాయన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుంటే, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ దినాన్ని పట్టించుకోకుండా చోద్యం చూస్తుంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చరిత్రను నిర్లక్ష్యం చేయడమంటే మన తాతముత్తాతల త్యాగాలను అవమానపరచడమే. ఇది దిక్కుమాలిన, సిగ్గుమాలిన చర్య అని, రాబోయే మూడేళ్లలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వ ప్రాధాన్యంతో అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజలందరికీ ఆయన విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:

డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, సీనియర్ నాయకులు సదానంద్, మల్లేష్ గౌడ్, పిట్లా మనోహర్, డాకయ్య, ఐలయ్య, మన్నే యాదగిరి, పోలాకి కిషోర్, శోభా రాజన్, సద్గుణ రెడ్డి, గోడ రవి, సతీష్, భాస్కర్, శ్రీనివాస్ చారి, ప్రశాంత్ రెడ్డి, ఎలంధర్ రెడ్డి, నర్సింగ్ రావు, లింగ, వాసవి, ఉమా, శ్రీలత, బసవరాజు, సాయి శ్రీకాంత్, ప్రవీణ్, వెంకట్, మహేష్ యాదవ్, ప్రసాద్, కిరణ్, మహిళా మోర్చ అధ్యక్షులు జానకి, %బాజ% మోర్చ అధ్యక్షులు పావని, వెంకటేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏ ప్రతినిధి శివం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ శిల్పిగా, దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహెూన్నత కర్త.. శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ జయంతి ఘణం

**- తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా, దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహెూన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహెూత్సవం ( జయంతి ) వేడుకలను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, బీసీ వెల్ఫేర్ అధికారి సాహితి,విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు,చిత్రం పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు.ద

## కనగర్తిలో పేకాట దందాపై దాడి, ఐదుగురు అరెస్ట్



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17) (వాయిస్ టుడే): కోనరావుపేట మండలం కనగర్తి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు పట్టుకున్నారు. కచ్చితమైన సమాచారం మేరకు ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది ఎం. రవి, ఎ. జగన్, పి. రాజశేఖర్ లతో కలిసి దాడి నిర్వహించారు. దాడిలో బిక్కుమళ్ల సంతోష్ (కనగర్తి), ఈర్ల పర్శరాములు (నిజామాబాద్), మెరుగు లక్ష్మణ్ (నిజామాబాద్), గంగరాజు (కనగర్తి), మనుక అమరేందర్ (ధర్మారం)లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ.8,070 నగదు, 4 స్మార్ట్ ఫోన్లు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు.

# ప్రతి ఒక్కరూ వైద్య చికిత్సలు చేయించుకుని ఆరోగ్య వంతులుగా ఎదగండి

**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భారత ప్రభుత్వం ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం (స్వాస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్) కార్యక్రమ దేశ వ్యాప్తంగా 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు నిర్వహించబడును. ఈ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం నాడు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఎనిమిది ప్రత్యేక వైద్య విభాగాల నిపుణులచే వైద్య పరీక్షలు, చికిత్సలు అందించబడుతున్నాయి. ఈ పథకాన్ని ప్రతి మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబంలోని సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండగలరని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ, జిల్లాలోని మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరాలు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రం, బస్తి దవాఖానల్లో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, సామజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలలో ఏర్పాటు చేయడం జరిగినదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది రకాల స్పెషలిస్టు వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ మెడికల్ క్యాంపు లు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 నిర్వహించాబడుతుంది అని తెలియచేసారు.ముఖ్యంగా ప్రజా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ముందుగా ఈ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే త్వరగా చికిత్స చేయించుకొని నయం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. క్యాన్సర్ మొదటి దశలో గుర్తించడం చాలా ముఖ్యం అని, గుర్తించడంలో ఆలస్యం జరిగితే వ్యాధి ముదిరి చికిత్సలో ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. అలాగే మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు అందరూ ఈ సేవలను వినియోగించుకొని ఆరోగ్య చికిత్సలు పొందాలని పిలుపునిచ్చారు. ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా స్క్రీనింగ్ మరియు అవసరమైన మందులు కూడా అందించబడతాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ, మహిళల సాధికారత కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఈ పథకంలో భాగంగా స్వాస్థ్ నారీ %-% సశక్త్ పరివార్ అభియాన్ ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎనిమిది రకాల స్పెషలిస్టు డాక్టర్ల సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు.ప్రతి మహిళలు ఈ ఆరోగ్య సేవలను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆయన పిలుపునిచ్చారు. అధిక రక్తపోటు (హై బీపీ), మధుమేహం (షుగర్), ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్ వంటి పరీక్షలు. క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం, సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం. సికెల్ సెల్ డిసీజ్ కార్డుల జారీ, కౌన్సెలింగ్ అందించడం. గైనకాలజీ, నేత్ర, ఈఎన్టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్ మొదలైన వైద్యులు శిబిరాల్లో పరీక్షలు నిర్వహించడం. యువత, మహిళలకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్తవయస్కులైన అమ్మాయిలకు అవగాహన కల్పించడం, పలు ఆరోగ్యపరమైన అంశాలపై యువతకు చైతన్యం కల్పించడం జరుగుతుంది. కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతాయి. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుంది అని తెలియచేసారు.

## మోడీ జన్మదిన సందర్భంగా శివాలయంలో బిజెపి నాయకులు కాంతారావు, ఏనుగుల తిరుపతి అభిషేకం



కంటోన్మెంట్: సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): భారత ప్రధాని జన హృదయ నేత నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా రాష్ట్ర నాయకులు కుకట్ పల్లి నియోజక వర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో విశ్వ కర్మ జయంతి సందర్భంగా పరమ శివునికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ 100 సంవత్సరాలు జీవించి మరో 25 సంవత్సరాలు మోదీ ప్రధాన మంత్రిగా కొనసాగాలని అలాగే ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రపంచం లోనే భారత దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని కోరుకుంటు అభిషేకం పూజలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయినిపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, రమేష్,సాయి, విశ్వ కర్మ సంఘం నాయకులు రమేష్ రామలింగ చారి హరి బాబు ఉమాపతి నవీన్ చారి మరియు విశ్వ కర్మ సంఘం పెద్దలు నాయకులు బి జే పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది



## స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి) :-జనగామ జిల్లా కేంద్రం సమీపంలోని చంపక్ హిల్స్ వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డిఎంహెచ్వో మల్లికార్జున్ ఆరోగ్య సిబ్బంది ఘన స్వాగతం పలికారు అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు ఆ తర్వాత ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పర్యవేక్షించి రెండు రోజు పాపకు టికాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. మహిళల ఆరోగ్యానికి అన్ని ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని,ఏ ఇంట అయితే స్త్రీ ఆరోగ్యంగా ఉంటుందో ఇంటిల్లిపాదిని జాగ్రత్తగా చూసుకుంటుందన్నారు. మా ప్రజా ప్రభుత్వంలో కూడా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి ముందుకెళ్తున్నామన్నారు.. ఎక్కడైతే స్త్రీలుగౌరవించబడుతారో, ఆ సమాజం సన్మార్గంలో ముందుకెళ్తుందన్నారు.. మహిళలు 24 గంటలు కుటుంబం కోసం కష్టపడుతూ వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, ఇలాంటి కార్యక్రమాలను మహిళలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## జనగామ జిల్లా కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అమరవీరుల స్తూపం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనలో అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను,ప్రసంగించారు. భగవన్ శ్రీ విరాట్ విశ్వకర్మ వీరబ్రహ్మేంద్రస్వామి యజ్ఞ మహెూత్సవంలో పాల్గొని వీరబ్రహ్మేంద్రస్వామి కి ప్రత్యేక పూజలు చేశారు.

## పాఠశాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాక%శీ% ఆవిష్కరణతో పాటుగా ,జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఆదర్శ కమిటీ చైర్మన్ స్వప్న,సహ ఉపాధ్యాయులు సరిత,సునిత,సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్ ,శిరీష, యమున,సతీష్ తదితరులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.







## రోడ్లపై గుంతలు... పొంచి ఉన్న ప్రమాదాలు

దంతాలపల్లి సెప్టెంబర్(17):-దంతాలపల్లి మండల కేంద్రంలోని ఖమ్మం- వరంగల్ జాతీయ రహదారి,దంతాలపల్లి-సూర్యాపేట రహదారిపై వర్షాకాలం కారణంగా రోడ్లపై అధికంగా గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బంది జరుగుతుందని వాహనదారులు వాపోతున్నారు. ఈ గుంతలు అధికంగా ఏర్పడడంతో వాహనాలు నడిపే క్రమంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురై ప్రాణాలు పోవడం కూడా జరుగుతుందని, రాత్రి వేళలో వాహనంపై వెళ్లాలంటే చాలా భయందోళనలకు గురికావాల్సి వస్తుందని, ఈ క్రమంలో గుంతలు అగుపడక ప్రమాదాలు జరుగుతూ ఉన్న ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్య ధోరణితో ఉంటున్నారని పలువురు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గత నెల 30 వ తారీకు జరిగిన బస్సు ప్రమాదంలో గుంతను తప్పిపోయి ఇంటిలోకి చొరబడిన ఓ ప్రైవేట్ బస్సు లో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిగ ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసినా కూడా అధికారులలో ఎలాంటి స్పందన లేకుండా రోడ్లపై గుంతలను పునర్నిర్మాణ పనులు చేపట్టకుండా ఉండడంతో ప్రజలు ,వాహనదారులు చాలా ఇబ్బంది పడుతూ ప్రమాదాలకు గురవుతున్నామని అంటున్నారు .ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని వెంటనే ఈ విషయంపై స్పందించి రోడ్లపై పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు.



## గొర్రెలు మేకల గ్రామ సొసైటీల ఎన్నికలు నిర్వహించాలి

### జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : గొర్రెలు మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో గ్రామ సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జి.ఎం.పి.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించక దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్న ఎన్నికలు జరపకుండా గత ప్రభుత్వం సహకార సొసైటీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు సొసైటీల ఎన్నికలు నిర్వహించి గ్రామాలలో సహకార సొసైటీలు నిర్వీర్యం కాకుండా పరిరక్షించాలని అన్నారు. గొర్రెలు మేకల సహకార సొసైటీ ఎన్నికలు నిర్వహించకపోయేసరికి వెటర్నరీ హాస్పటల్లలో వైద్యులతో మాట్లాడే వారు లేక గొర్ల కాపర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో వెటర్నరీ హాస్పిటల్లలో గొర్లు మేకలకు అన్ని రకాల మందులు అందజేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఏ ఒక్క వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉండడం లేదన్నారు. గొర్ల కాపర్లు మేకలకు వ్యాక్సిన్లు మందులు కొనలేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి వెటర్నరీ హాస్పిటల్ ద్వారా గొర్రెలు మేకలకు నటల మందుతో పాటు అన్ని రకాల మందులు సరఫరా చేయాలని, తక్షణమే గొర్లు మేకల గ్రామ సహకార సొసైటీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, సంగం జిల్లా కమిటీ సభ్యులు కొండ రాము, సంఘం నాయకులు ఎర్రం రాజు, కొండ ఐలయ్య, బోర స్వామి, కొండ వెంకట మల్లు, బోర లింగన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) ఆధ్వర్యంలో బుధవారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ, అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనం ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ విమోచన దినం అని, నిజాం రజాకార్ల నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన రోజు అని, పాలకుర్తి నియోజకవర్గంలో దయాకర్ రావు దొర పాలన అంతమై దాదాపు రెండేళ్లు దగ్గరికొచ్చిందని కానీ పాలకుర్తి నియోజకవర్గంలో దొరల పాలన పోయి దొరసాని పాలన వచ్చిందని, నియోజకవర్గ ప్రజలకు ఇంకా స్వేచ్ఛ లభించలేదని,ఇంకా భానిస బ్రతుకు పోలేదని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఈదొర , దొరసాని పాలన నుండి విముక్తి కల్పించేందుకు బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తదానం చేసిన వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ పురోగతి సాధిస్తోంది అని, నరేంద్ర మోడీ నాయకత్వమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని తెలిపారు.కరోనా విపత్తు వేళా ప్రపంచం మొత్తం అతలాకుతలం అయితే ప్రపంచం మొత్తం కరోనా నివారణ మందులు అందించి భారత్ ను విశ్వగురువు స్థానం లో నిలిపారు అని కొనియాడారు. మోడీ జన్మదినం సెప్టెంబర్ 17నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ఈకార్యక్రమంలో బీజేపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, రంగు రాములు, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు,పెదవంగర మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి, జిల్లా, మండల , వివిధ మోర్చాల బాధ్యులు కొలుపుల శంకర్,ఆలిసేరి రవిబాబు, గడ్డల శేఖర్, ఆర్ రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు,గట్ల భరత్, నూకల నవీన్,నడీగడ్డ సందీప్, విష్ణు,మంగళపల్లి యాకయ్య, సురేష్, సుధాకర్,విజయ్ కుమార్,నడిగడ్డ ఉపేందర్, జగదీష్, వెంకటేష్, అశోక్,ఛలపతి రాజ్, శివ గణేష్, సంతోష్,ఉదయ్, అనసూయ,గంధం తులసి, శ్రీరాములు, మదర్ వాలెంటరీ బ్లడ్ సెంటర్ వరంగల్ చైర్మన్ పాము శ్రీనివాస్, సిబ్బంది విజయ కుమారీ,వినయ్ కుమార్, పాల్సన్, నరేష్,అంజనీ ప్రసాద్, రాహుల్ పాల్గొన్నారు.



# విజయవంతమైన ట్రస్మా-వడుప్స ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ్స్ సన్మాన కార్యక్రమం

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 17 : నగరం లోని రంగశాయిపేటలోని బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ లో బుధవారం వడుప్స వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆడపు శ్యామ్ అధ్యక్షతన వడుప్సా ప్రైవేట్ పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులను ఎన్నుకొని వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి నిస్సా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జె .ఎస్ .పరంజ్యోతి వరంగల్ మండల ఎంఈఓఎస్. వెంకటేశ్వరరావు,ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి యన్. వెంకటేశ్వర రావు లు ముఖ్య అతిథులుగా హాజరై హాజరవడం జరిగింది..

కార్యక్రమం మొదటగా సరస్వతి మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ ల చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఈ సందర్భంగా మాట్లాడుతూ వడుప్సా వరంగల్ జిల్లా ఉపాధ్యాయులను ఉత్సాహపరచడానికి ఇలాంటి బెస్ట్ టీచర్స్ అవార్డ్స్ ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగానే ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా ఎంతో క్రమశిక్షణ మరియు నిబద్ధతతో పనిచేస్తూ విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దుతున్నటువంటి ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకొని ఈ విధంగా సన్మానించడం నిజంగా అభినందనీయమని అన్నారు

వరంగల్ మండల ఎంఈఓ ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా ఇలా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకొని సన్మానిస్తు, ప్రోత్సహిస్తున్నటువంటి వడుప్స జిల్లా కమిటీకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

నిస్సా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జె ఎస్ పరంజ్యోతి మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడిన ఉపాధ్యాయులందరూ ఇకనుండి తమ బాధ్యత మరింతగా పెరిగిందని ఇంతకుముందు కంటే ఎక్కువగా శ్రమించి విద్యార్థులను తీర్చి దిద్దితు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు . ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి యన్. వెంకటేశ్వర రావు మరియు వడుప్స జిల్లా గౌరవాధ్యక్షులు ఆడెపు శ్యామ్ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకొని వృత్తినే దైవంగా భావిస్తూ ముందుకు సాగుతున్నటువంటి ప్రైవేటు ఉపాధ్యాయులను ఈ రకంగా సన్మానించుకోవడం మా వడుప్సకు చాలా సంతోషదాయకమని ఇలాంటి అవార్డులతో మరింత స్ఫూర్తిని పొంది ఉపాధ్యాయ వృత్తిలో ఆదర్శవంతంగా నిలవాలని అందుకే ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించినటువంటి పాఠశాల కరస్పాండెంట్ మిత్రులకు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రస్మా వడుప్స జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా రవి, జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా సలహాదారులు కొడెం. శ్రీధర్ హడుప్సా జిల్లా అధ్యక్షులు టి.బుచ్చి బాబు, హడుప్సా జిల్లా కార్యదర్శి సంతోష్ రెడ్డి, జిల్లా సలహాదారులు జనార్ధన్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడెపు వెంకటేశ్వర్లు,కిలా వరంగల్ జోన్ అధ్యక్షులు ముక్కెర రవీందర్ వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్, జిల్లా మహిళా ప్రతినిధులు కూచన కవిత, కొడం. సబితా, ఠాగూర్ సురేఖ, ట్రస్మా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు సంపత్ రావు, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు డానియల్ రాజు, ట్రస్మా రాష్ట్ర సలహాదారులు పురు పురుషోత్తం రెడ్డి, వడుప్స జిల్లా నాయకులు ఏ. సతీష్ కుమార్ , మడిపల్లి రాజు, నాగపురి కిరణ్,సంగా వెంకట్రాజం, నందాల. చందర్ బాబు,దాసి సతీష్ మూర్తి వేల్పుగొండ శ్రీనివాస్ గోపు ప్రవీణ్ కురపాటి మోహన్, దూలం పవన్, పిట్టల సురేష్ వడిచర్ల ప్రసాద్ ,కూచన.శ్రీనివాస్ మూర్త. యుగేందర్ కనుకుంట్ల వేణుగోపాల్ కూచన విశ్వేశ్వర్ తదితర కరస్పాండెంట్స్ పాల్గొన్నారని అలాగే జిల్లా వ్యాప్తంగా 150 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు




తొర్రూరు, సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : తొర్రూరు మండల కేంద్రంలోని అరిపిరాల రోడ్డులో విశ్వకర్మ సేవా సమితి తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతరం విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ సేవాసమితి ఆధ్వర్యంలో సుమారు 500 మంది భక్తులకు పులిహోర, రవ్వకేసరి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వకర్మ సేవా సమితి నాయకులు మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ ఆవిర్భవించారని, సమాజానికి అవసరమైన వివిధ రకాల కులవృత్తులను విశ్వకర్మ సృష్టించారని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా గుర్తించి కార్మిక దినోత్సవంగా ప్రకటించాలని విశ్వబ్రాహ్మణ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద విశ్వబ్రాహ్మణులను అన్ని విధాల ఆర్థికంగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కేవలం చేతివృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్న విశ్వబ్రాహ్మణులకు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక పనిముట్లు అందించి గ్రామాల్లోని విశ్వబ్రాహ్మణులకు చేయూతనిచ్చే ఆదుకోవాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సేవా సమితి, విశ్వబ్రాహ్మణ సంఘం తొర్రూర్ మండల నాయకులు గజ్జల ఉపేంద్ర చారి, కల్లూరి శరత్ బాబు, తుమ్మనపల్లి నాగన్న, తాడూరి ఆదిత్య, వంగాల సోమేశ్వర్, పెద్దోజు ప్రణయ్, రాఘవాచారి, యాకాంబరాచారి, శ్రీధరాచారి , కల్లూరి రాధాకృష్ణ, గజ్జల శ్రీనివాస చారి, పెండోట సంతోష్, పూసాల భాస్కరాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలపై నుండి 11కెవి లైన్...... చెట్లు అనుకోని మంటలు



దంతాలపల్లి సెప్టెంబర్17(వాయిస్ టుడే):-దంతాలపల్లి మండలంలోని బొడ్లాడ గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల లో బుధవారం నాడు వర్షం కారణంగా పాఠశాల మీదుగా ఉన్నటువంటి 11కేవి కరెంట్ లైన్ చెట్లకు అనుకోని మంటలు అంటుకోవడం జరిగింది.ఈ విషయం తెలిసిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు. ఈ విషయం తలిసిన మాజీ వార్డు మెంబెర్ జెనిగల సురేష్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారుల కు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా నిలిపించి,గ్రామంలోని భయ్యా రాములు సహకారంతో చెట్లను తొలిగించి ప్రమాదం తప్పించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల పై నుండి వెళుతున్న 11కెవి కరెంట్ లైన్ మూలంగా గతం నుండి ప్రమాదం జరుగుతూనే ఉన్నది .గతంలో పాఠశాలలో నిర్మించిన కరెంటు స్థంభం స్టే వైర్ కు తగిలి గేదె మరణించింది. పాఠశాల పైకి ఎక్కిన ఒక గ్రామస్థుడికి షార్ట్ సర్క్యూట్ ఐ షాక్ గురై ప్రాణాలతో బయట పడ్డాడు.ఈ విషయం పై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లిన తూతూ మంత్రంగా నామ మాత్రం పనులు చేసి చేతులు దులుపుకొన్నారు.ఇది ఇలానే ఉంటే విద్యార్థులు, ఉపాద్యాయుల ప్రాణాలకు చాలా ప్రమాదమని గ్రామస్థులు అంటున్నారు.ఈ విషయం పై ఇప్పటికైనా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కరం చేబట్టలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# హనుమకొండలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు






## హాజరైన మంత్రి పొంగులేటి.. జెండా ఆవిష్కరణ

## మంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, ఎంపీ, అధికారులు..

హన్మకొండ జిల్లా, వాయిస్ టుడే: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండలోని అదాలత్ కూడలిలో తెలంగాణ అమరవీరులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరు లు అమరవీరుల స్థూపం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద నుండి హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా పాలన వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ అమరవీరులు, ప్రజా పాలన, జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రసంగించారు. కాగా అంతకు ముందు కలెక్టరేట్ కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించగా కలెక్టరేట్ వద్ద పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ, అజీజ్ ఖాన్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఎన్ఐటీ వద్ద మంత్రికి ఘన స్వాగతం..

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి నిట్ కళాశాల గెస్ట్ హౌస్ వద్ద వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పుష్ప గుచ్ఛాలు, మొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17) వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మండలం: ఎల్లారెడ్డిపేట, గ్రామం: అల్మాస్ పూర్ ZPHS తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గురించి తెలియజేశారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17 )వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు..అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, సుర దేవరాజు, రెడ్డి మల్ల భాను, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17 ) వాయిస్ టుడే : ప్రజా పాలన దినోత్సవాన్ని కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. ఈ సందర్భంగా సన్న బియ్యం, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి పథకం, ఆరోగ్యశ్రీ, బతుకమ్మ చీరలు, ప్రభుత్వానికి సంబంధించిన పథకాల గురించి తెలియజేశారు. అన్ని శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వారిది ప్రజాకంఠక పాలన..

### 420 హామీలు, 6 గ్యారెంటీల అమలు ఎప్పుడు?

### యూరియా లేక అన్నదాతలు ఆగమవుతున్నారు

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ, వాయిస్ టుడే: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదు.. ప్రజాకంఠక పాలన అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వినయ్ భాస్కర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసేందుకు కేసీఆర్ 14 ఏండ్లు పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణను సాధించారన్నారు. సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దారన్నారు. కాంగ్రెస్ నియంత, నియంతృత్వ పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. కేవలం 20నెలల్లోనే ప్రజా వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరమైందన్నారు. యూరియా లేక అన్నదాతలు ఆగమవుతున్నారు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలను అటకెక్కించారని విమర్శించారు. సమాజంలోని ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయంగా మైనారిటీలను మోసం చేయడం ప్రజాపాలనా అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం, ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయి పేదలకు వైద్యం అందకపోవడం ప్రజా పాలన అవుతుందా అని వినయ్ భాస్కర్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, తండమల్ల వేణు, కుసుమ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నయీమొద్దీన్, సీనియర్ నాయకులు నరెడ్ల శ్రీధర్, గనిపాక విజయ్, బండి రజినికుమార్, రవీందర్ రావు, సదాంత్, కనకరాజు, చందర్, దూలం వెంకన్న, సోని, మహమూద్, ఖలీల్, శ్రీనివాస్, విక్రమ్, మూటిక రాజు, సర్వార్, వేణు, చాగంటి రమేష్, గౌస్ ఖాన్, మహేందర్, కోటేశ్వర్, విజయ్ రెడ్డి, ఇస్మాయిల్, బచ్చు అనిల్ కుమార్, భైరపాక ప్రశాంత్, గంధకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, స్నేహిత్, సందీప్, సంపత్ రెడ్డి, సారిక, దేవమ్మ, పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎంపీ కావ్య

### మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ లష్కర్ సింగారం లోని %ఖాంఒజ% లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ ను బుధవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంపీ అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఎంపీ కావ్య ఆదేశించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం టి.బి పేషంట్లకు ఎంపీ న్యూట్రిషన్ కిట్ల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవం


రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17) వాయిస్ టుడే: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయం పైన జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్,కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్ యాదవ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి వైశాలి, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిరిసిల్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17) వాయిస్ టుడే: సిరిసిల్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ %ం% పూలమాల కార్యక్రమం నిర్వహించారు. భారత మాజీ హోంమంత్రి, దేశ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి విగ్రహానికి పూలమాల అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతీక కెప్టెన్ రఘునందన్ రావు గారి విగ్రహానికి కూడా పూలమాల వేశారు. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి కఠిన సంకల్పం వల్ల నిజాం పాలన అంతమై తెలంగాణ స్వేచ్ఛను పొందింది. ఈ రోజు ప్రతి భారతీయుడికి గర్వకారణం. తెలంగాణలోని ప్రజలు ఆ సమయానికి అనేక కష్టాలు, అణిచివేతలు ఎదుర్కొన్నారు. కానీ పటేల్ చూపిన ధైర్యసాహసాలు, దూరదృష్టి వల్లే తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులను పీల్చగలిగారు. ఈ విమోచన దినాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకోవడం ద్వారా మనం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి. యువతలో దేశభక్తి భావనను నింపి, పటేల్ గారి స్ఫూర్తితో ఐక్యత, సత్యం, ధర్మం కోసం కృషి చేయాలి. అని బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ గారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, గూడూరు భాస్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దేవరాజు, నరసయ్య, శేఖర్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్పి



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17) వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో బుధవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐలు, ఆర్.ఐ.లు, ఎస్సైలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



## మోడల్ స్కూల్లో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 17 )వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, సంబంధిత పూర్తి వివరాలు తెలుసుకుని తనిఖీ నిర్వహించారు.



## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్

రాయికల్ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే) జగిత్యాల్ జిల్లాల్లోని రాయికల్ పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో పురపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీ. జవహర్ లాల్ నెహ్రూ గారి నేతృత్వంలో అప్పటి హోంమంత్రి శ్రీ. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని పేర్కొన్నారు. అదేవిధంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజలు నయా నిజాం (కేసీఆర్) నిరంకుశ పాలనను అంతమొందించి, ప్రజా పాలన తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొద్దుల శివ కుమార్ కాంగ్రెస్ నాయకులు కడకుంట్ల నరేష్ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తాళ్లరాంపూర్‌లో గౌడ కులస్తులపై దాడి చేసిన అగ్రకులస్తులను వెంటనే అరెస్టు చేయాలి

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో బుధవారం రోజున విలేకరుల సమావేశంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం శ్రీరామనవమి ఉత్సవంలో గుడిలో దండం పెట్టుకోవడానికి వెళ్లిన గౌడ మహిళలను అరాచకంగా గుడిలో నుంచి వెళ్లగొట్టడం జరిగిందిన్నారు. తాళ్ల రాంపూర్ గ్రామంలో వీడిసిల పేరుతో పెత్తందారులు అగ్రవర్ణాలను అని చెప్పుకునే కొంతమంది వ్యక్తులు అకారణంగా గౌడ కుల సంఘంపై కొంత నగదు ఇస్తేనే గ్రామంలో ఉండనిస్తామని లేని పక్షంలో గ్రామం నుంచి వెలివేస్తానని గ్రామ విడిసిల పేరుతో చెప్పడంతో రాష్ట్రంలోనే అనేక గౌడ సంఘాల కృషి ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి అధికారుల సమక్షంలో గ్రామాన్ని సందర్శించి వీడీసీ కమిటీలను రద్దుచేసి గౌడ కులస్తులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ మళ్ళీ వీడీసీల అక్రమాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని, గ్రామ అభివృద్ధి పేరుతో ఆధిపత్య కులాలు తాళ్ళరాంపూర్ గౌడ కులస్తుల నానారకాల ఇబ్బందులకు చేస్తున్నారన్నారు. గౌడ కులస్తుల బ్రతుకుతెరువు అయిన తాటీ చెట్లను నరికివేసి అరాచకం సృష్టిస్తున్నారన్నారు. ఈ విషయం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు వచ్చి వివరణ అడగగా వారిపై దౌర్జన్యానికి దిగారని అంతేకాకుండా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించిన కూడా పోలీస్ స్టేషన్ సిబ్బందిని కూడా బెదిరించసాగారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది మరి అగ్రవర్ణాలకు సహాయ సహకారాలు అందిస్తుందని ఆ గ్రామంలో ఇంత జరుగుతున్న ప్రభుత్వ స్పందించడం లేదని ఈ సందర్భంగా వాపోయారు. ప్రభుత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు మధుయాస్కి గౌడ్ లాంటి నాయకులు ప్రభుత్వంలో ఉండగా గౌడ కులస్తులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇకనైనా అధికారులు ప్రభుత్వం స్పందించి మంత్రి మరియు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వీడీసీల అరాచకాలను అరికట్టి తగు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు బూర వెంకన్న గౌడ్, పాక శ్యామ్ సుందర్ గౌడ్, నారాయణ, సది మరియు జిల్లా నాయకులు గౌడ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్వకర్మ పూజ,హోమము కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజోజి మురళి, ప్రధాన కార్యదర్శి ఏనుగుర్తి శంకర్,కోశాధికారి గట్టుపెల్లి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు సంకోజి అశోక్,పురోహితులు గట్టుపెల్లి రమేష్ కుమార్, పిప్పోజీ మహేందర్ బాబు, చింతల అజయ్ కుమార్ సంఘ సభ్యులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భారత ప్రధానమంత్రి మోదీ జన్మదిన వేడుకలు



వాయిస్ టుడే ప్రతినిధి వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 18 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈ రోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో "రక్తదాన శిభిరం" లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ విశ్వాస్ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిభిరానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీ బైరి శంకర్ ముదిరాజ్రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గోన్నారు.

కేక్ కట్ చేసి నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రక్తదాన శిభిరం లో జేఎస్ఆర్ బత్తుల శంకర్ బాబుతో పాటు 103 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను బత్తుల శంకర్ బాబు ఎగురవేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బ్లడ్ బ్యాంక్ అనంతరం నిర్వాహకులకు జేఎస్ఆర్ శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా దేశం పురోగమిస్తోందని తెలిపారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టి, ప్రపంచం దృష్టిని భారత దేశం వైపు మలిచిన యుగపురుషుడు నరేంద్ర మోదీ గారని కోనియాడారు. శత్రు దేశం మన అమాయకమైన ప్రజలను బలితీసుకుంటే, నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ సింధూర్ తో మన సైనికుల ధైర్య సాహసాలతో శత్రు దేశానికి ముచ్చచేమటలు పట్టించి, ఉగ్రవాదలను ఏరిపారేశారు. 370 ఆర్టికల్ రద్దు, రామమందిర్ నిర్మాణం, దేశంలోని జటిలమైన సమస్యలను మోదీ నాయకత్వంలో పరిష్కరించారు. దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆ మహానాయకుడు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం వస్తే, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారత దేశంలో విలీనంమైందని గుర్తు చేశారు. అప్పటి నిజాం నవాబు పోకడలతో తెలంగాణ ప్రజలను అతికిరాతకంగా చంపారు. తెలంగాణ ఆడపడుచులను నగ్నంగా బతుకమ్మ ఆడించి, తెలంగాణ మహిళలను నిజాం నవాబు అవమానపరిచారని తెలిపారు. అలాంటి కఠిన మృగాలను గత ముఖ్యమంత్రి నిజం తెలంగాణ కింగ్ గా సంబందోంచడం, దోర అహంకారానికి పరాకాష్టకు మారింది. ఇలా అనేక కృరమైన పనులు చేసి, ఆనాటి నిజాం నవాబు తెలంగాణ ప్రజలను నయావంచనకు గురి చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, మాజీ కుదనవానిపల్లి సర్పంచ్ అన్నాడి దినేష్ రెడ్డి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్,కాదాసు దీపికా,ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు అకోజు అరుణ్ కుమార్, వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ నాయకులు బొమ్మగాని జగన్నాథం, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, జంగపల్లి శ్రీనివాస్, ఆశాడపు శ్రీనివాస్, లకవత్ శారద, స్వప్న రెడ్డి, బసిరెడ్డి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్ నాయక్, రైనా నాయక్, ఇటికాల కుమారస్వామి, నర్సయ్య, నార్లపురం సత్యం, వెల్దండి సత్యనారాయణ, శ్యాం ప్రసాద్, నెల్లి శ్రీనివాస్,నీర్ల సతీష్, బత్తిని జీవిన్, గూళ్ల రమేష్, మణికంఠ, పోగుల శేఖర్, కోంకటి కిశోర్, గణేష్, మల్లెత్తుల మహేష్, ఇటిక్యాల రాజశేఖర్, మారుపాక వివేక్, అజయ్, శ్రీధర్, హారీష్, రమేష్, నాయకులు, కార్యకర్తలు 200 పైగా కార్యకర్తలు,103 మంది రక్తదాతలు,తదితరులు పాల్గొన్నారు.



## నల్లా నీరు రావడం రాక బిందెలతో ఆందోళన

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బిందెలతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా నల్లా నీరు రాకపోవడంతో దగ్గరలో ఉన్న వ్యవసాయ బావులు, వాడుకలలో లేని చేత బావులు నుండి నీరు తెచ్చుకొని త్రాగడంతో విష జ్వరాలు వస్తున్నాయని, అధికారులకు నాయకులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని,నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిపై నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అధికారులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిందెలను రోడ్డుపై కొట్టి లొల్లి చేశారు. వెంటనే అధికారులు,నాయకులు స్పందించి త్రాగునీరు అందించాలని,లేనిచో గంటల తరబడి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.



## బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో గతంలో ఉన్నట్లే దసరా, బతుకమ్మ ఘనంగా వేడుకలు నిర్వహించాలని బిఆర్ఎస్ నాయకులు పురపాలక సంఘం కమిషనర్ మనోహర్ కు వినతి పత్రం సమర్పించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు ఎదురు కాకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి, కన్నాక మహేందర్, మహేష్ గౌడ్, మారంపల్లి సాయి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా శంకర్ పల్లిలో రక్తదాన శిబిరం నిర్వహించిన బిజెపి నాయకులు



చేవెళ్ల..సెప్టెంబర్ 17(వాయిస్ టుడే)భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు శంకర్ పల్లి పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా దేశ అభివృద్ధికి పాటుపడుతున్న మహానీయుడని కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ చేపట్టి భారతదేశం యొక్క తడాఖాను పాకిస్థాన్ కు చూపించారని చెప్పారు. నరేంద్ర మోడీ 100 సంవత్సరాలు జీవించి దేశానికి మరిన్ని సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, చేకూర్త కృష్ణారెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్, మండల బిజెపి అధ్యక్షులు లీలావతి భయానంద్, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



హుజూర్‌నగర్ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) హుజూర్ నగర్ మండల కార్యవర్గాన్ని బుధవారం ఎస్టియు భవన్లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కర్నె. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చేపూరి నరసింహారావు, ఆర్థిక కార్యదర్శిగా జక్కుల జయరాం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్ శ్రీనివాసరావు ప్రకటించారు. జిల్లా కౌన్సిలర్లుగా అత్తి వెంకటేశ్వర్లు, షేక్ మాపాష, పాలూరు అంజయ్య, కె వి సత్యనారాయణ ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 20 మంది సభ్యులతో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్నె వెంకటేశ్వరరావు, చేపూరి నరసింహారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు అన్నివేళల అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. వేతన సవరణను అమలు చేయాలని, పెండింగ్ డి ఎ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మహిళలకు మెరుగైనవైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్యవంతమైన మహిళ-శక్తిమంతమైన కుటుంబం కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈనెల 17 నుంచి వచ్చే నెల 2 వరకూ సమగ్ర ఆరోగ్య ప్రచార, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. దీనిలో భాగంగా హుజూర్ నగర్ 1 లోని గోవిందపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో మహిళలకు వివిధ రకాలైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందించడం తోపాటుగా మహిళల్లో ముఖ్యంగా గుండెజబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లను, మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎంఎల్ హెచ్పి డాక్టర్. చందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ విజయశ్రీ, స్వరూప మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ పోస్టల్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ తేష్ వి పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 17: స్వచ్ఛతా హి సేవ %-% 2025 కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్వచ్ఛతా హి సేవ %-% 2025 పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ కార్యక్రమం మంగళవారం అనగా 17 సెప్టెంబర్ నుంచి 2అక్టోబర్ వరకు ప్రతిరోజు స్వచ్ఛత పైన కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలందరూ పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని చెప్పడం జరిగింది.

"స్వచ్ఛత హి సేవ" కార్యక్రమాలను ఈ సంవత్సరం స్వఛ్ఛోత్సవ్ "పేరున ఈ కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా అమలు చేయనున్నారు.

**స్వచ్ఛతా హి సేవ - 2025లొ భాగంగా ప్రతి గ్రామములో చేపట్టవలసిన కార్యక్రమాలు:**

1. స్వచ్ఛత లక్ష్య యూనిట్ల సిటియుఎస్ అనగా గ్రామములో పెద్ద మొత్తంలో పేరుక పోయిన వ్యర్థాల స్థలాలు గుర్తించి వాటిని ప్రజలందరి సహకారంతో శుభ్రం చేయించి అందంగా, ఉపయోగకరంగా చేయించాలి)

2. ప్రజా స్థలాల్లో పారిశుధ్య కార్యకలాపాలు నిర్వహించాలి. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు , హెల్త్ సెంటర్స్, పర్యటక ప్రదేశాలు, ప్రార్థన ఇతర ప్రజా స్థలాలు)

3. సఫాయిమిత్ర సురక్ష శిబిరాలు
స్వచ్ఛ శ్రామికుల ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి
పి పి ఈకిట్స్ , ఇతర రక్షణ సామగ్రి పంపిణీ చేయాలి
ప్రభుత్వ పథకాల లింకేజ్ అందజేయాలి (ఉదా: పీఎం ఏవై సౌభాగ్య పి యం జే ఏ వై

4. స్వచ్ఛ హరిత పండుగలు
ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ద్వార పర్యావరణ హితమైన వేడుకల నిర్వహణ
నదీ తీర శుభ్రత కార్యక్రమాలు
స్వచ్ఛతా కీ రంగోలి రూపొందించాలి
స్వచ్ఛ బతుకమ్మ ఉత్సవాలు
స్టీల్ బ్యాంకు ఇతర ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్వచ్ఛ శ్రామికుల సన్మానం

5. స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమాలు:
ఓడిఎఫ్ ప్లస్ మోడల్ %ఒ% స్వచ్ఛ సుజల గ్రామంగా గ్రామా సభల ఆమోదం
గృహాలకు వెళ్లి స్వచ్ఛత పై అవగాహన
స్వచ్ఛత ర్యాలీలు, సైకిల్ యాత్ర
స్వచ్ఛత ప్రమాణము
విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాస రచన, నాటక, ఇతర పోటీల నిర్వహణ

'ఒక రోజు, ఒక గంట, ఒకటి గా శ్రమదానం' %-% 25 సెప్టెంబర్ 2025 సమయం ఉదయం 8.00 గంటలకు. దేశవ్యాప్త శ్రమదానం కార్యక్రమం అన్ని గ్రామాలలో నిర్వహించాలి. 2 అక్టోబర్ న స్వచ్ఛ భారత్ దినోత్సవం, గ్రామ సభ నిర్వహించాలి. "స్వచ్ఛ హి సేవ"లో రూపొందించిన ఈ కార్యక్రమాలను అన్ని గ్రామ పంచాయతీల యందు గ్రామ పంచాయతీ సిబ్బంది, యువత , ఎస్ హెచ్ జి మహిళలు విద్యార్థుల భాగస్వామ్యం తో ది:17.09.2025 నుండి ది:02.10.2025 వరకు నిర్వహించిన కార్యక్రమాల రోజు వారి నివేదికలు ఫోటోలు ప్రతిరోజు సా 5.00 లోగా ఆన్లైన్ పోర్టల్‌లొ నమోదు చెయ్యవలసినదిగా అదేశించనైనది.




## సమాజ అభివృద్ధికి దోహదపడేలా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలు నిర్మితం కావాలి

**శాస్త్రీయ విద్యా విధానం కొరకు ఉద్యమించాలి**

**జి హరిలాల్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 17: మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని ఉర్దూఘర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ రెండవ రోజు ప్రతినిధుల సభ ముందుగా పి.డి.ఎస్.యూ బిగి పిడికిలి జెండా ను జిల్లా నాయకుడు డి అరుణ్ ఎగురవేశారు. అనంతరం సభ ప్రారంభ ఉపన్యాసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ చేసారు. సమాజ ప్రగతి ప్రశ్నలోనే దాగుందని, ఆ ప్రశ్నించేతత్వం విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని, ఆ సందర్భంలోనే జరిగే ఉద్యమాలు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించేలా ఉండాలని, అందుకు నాయకత్వం వహించే ఆలోచనలు విద్యార్థి దశలోనే అలవరుస్తాయని. ప్రపంచీకరణ లో భాగంగా విద్య వ్యాపార సరుకుగా మారి మానవ విలువలను కోల్పోతుందని ఈ సందర్భంలోనే శాస్త్రీయ విద్య విధానం కొరకు విద్యార్థులు సంఘటితమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.

ప్రస్తుత సమాజంలో ప్రభుత్వ విద్య అనేక సమస్యలను ఎదుర్కొంటుందని, విద్యారంగ సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, విద్యారంగానికి నిధులను తగ్గిస్తూ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వలను కోరారు. గిరిజన విద్యార్థులు ఎక్కువ శాతం ఉన్న మన జిల్లాలో నేటికీ పూర్తిస్థాయిలో వారికి నాణ్యమైన విద్య అందటం లేదని, అరకొర విద్యా అందిన ఉపాధి కరువైందని అందరికీ విద్యా, ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలని వారు తెలిపారు. ముఖ్యంగా సమాజంలో మూఢనమ్మకాలు, విష సంస్కృతి పెరిగిపోతుందని, విద్యార్థులు ఎక్కువ శాతం అటు ఆకర్షితమై తమ జీవితాలను తప్పుదారిలో ప్రయాణించేలా గురవుతున్నారని, తప్పుడు దూరాలవాట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పెరిగిపోతున్న అవినీతి, అక్రమాలతో దేశ అభివృద్ధి సాధ్యం కావడం లేదని అవినీతి రహిత సమాజం కొరకు విద్యార్థులు ఉద్యమించాలని వారు తెలిపారు. ఈ సభలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ ప్రస్తుత విద్యారంగ పరిస్థితులపై ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి జె గణేష్, నాయకులు విజయ్, అరుణ్, రాజేశ్వరి, దీపిక, పల్లవి, జీవన్, రాజేష్, సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



కోదాడ సెప్టెంబర్ 17: లంబాడీల ఆత్మగౌరవ సభకు వేలాదిగా తరలి రావాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి భూక్యా కోట్యా నాయక్ అన్నారు. ఈనెల 19న హైదరాబాద్ లోని ఇందిరా పార్కులో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభ విజయవంతం కోసం ప్రతి ఒక్కరు రావాలని కోరారు. అనంతరం బాలాజీ నగర్ కెఆర్ఆర్ కాలేజీ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....లంబాడీల వేష,భాషలను,జీవన శైలిని మరియు తెలంగాణ రాష్ట్రంలో అప్పటి లంబాడీల సోషల్ స్టేటస్ ను పరిగణలకు తీసుకుని ఆర్టికల్ 342 ప్రకారం 1976లో పార్లమెంట్లో అమలు చేయటం జరిగింది.. అప్పటికి 20 సంవత్సరాల రిజర్వేషన్ ని బంజారాలు కోల్పోయి ఉన్నారు.. ఆత్మగౌరవ సభ కు వేలాదిగా తరలి రావాలని కోరారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలిగించడం సరికాదని అన్నారు.బ్రిటీష్,నిజాం కాలంలోనే లంబాడీలు ఎస్టీలుగా గుర్తించబడ్డారని చరిత్ర స్పష్టం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్మావత్ రాజునాయక్ జిల్లా అధ్యక్షుడు భూక్య రవినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బానోతు నందలాల్ నాయక్, రాజు నాయక్ ,బానోతు సైదానాయక్ సేవాలాల్ సేన అజ్మీరా వాసునాయక్, కృష్ణ, నాగు, బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే తెలంగాణ విలీనం

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : తెలంగాణ విలీనం దినోత్సవ సందర్భంగా బుధవారం నాడు లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ కాలనీ నందు సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పిఏసిస్ డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, సిపిఐ లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి ని శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగా పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర ఎంతో ఉందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా రైతుల సమస్యల గురించి, రజాకారుల రాజకీయ పాలనను అంత మొందించడంలో సిపిఐ పాత్ర ఎంతో ఉందన్నారు. 1947 సెప్టెంబర్ 11న అమరవీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దుం మోహియుద్దీన్ పిలుపుతో మహోద్యమం కొనసాగిందని తెలిపారు. వారి నాయకత్వంలో సాగిన సాయుధ పోరాటం వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూభాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసిందన్నారు.

## విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాలు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-17 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పట్టణ కేంద్రంలోని స్థానిక వేణుగోపాలస్వామి ఆవరణలో బుధవారం సుల్తానాబాద్ పట్టణ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ జయంతి వేడుకలు అత్యంత మహా వైభవంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలుమోజు, వీరనారాయణ చార్యులు విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సంఘ నాయకులు చిలుమోజు వీరాచార్యులు విశ్వకర్మ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నచబ్రహ్మ నచవిష్ణు నచ రుద్రాక్ష తారక, సర్వశూన్య నిరాంబం స్వయంభూ విశ్వకర్మణ భూమి జలము అగ్ని వాయువు ఆకాశము, బ్రహ్మ విష్ణు మహేశ్వర ఇంద్ర సూర్య నక్షత్రంబులు లేని వేళ విశ్వకర్మ స్వయంభు రూపమైయుండెను.భూమి నీరు అగ్ని గాలి బ్రహ్మ విష్ణు రుద్రుడు నక్షత్రా లేమియు లేనపుడు విశ్వకర్మ భగవానుడు తనంత తాను సంకల్ప ప్రభావంచేత నవతరించాడు. ఆ స్వయంభూ విశ్వకర్మ పరమేశ్వరునకే విశ్వాత్ముడు, విశ్వేశ్వరుజు, సహస్ర శిర్షుడు సగుణ బ్రహ్మం, అంగుష్ట మాతృడు, జగద్రక్షకుడు బ్రహ్మ విష్ణు మహేశ్వరుడు మొదలైన అనంతనామనులు, అనంతరూపములు కలిగిన్నై. ప్రజాపతి విశ్వకర్మ మన అని కృష్ణ యజుర్వేదమున విశ్వకర్మయే ప్రజాపతియైన బ్రహ్మయనియు చెప్పబడినది. సకల దేవాది దేవుడు విశ్వకర్మయే దేవతలకు, ఆయుధాలు, మయసభ, లంకాపురి, రామసేతు, ద్వారకా నగరాన్ని, సకల చరాచర సృష్టిని నిర్మించినది విశ్వకర్మనే అపురూపమైన కళాకాండాలు కళా సంపదను అందించినారని, విశ్వకర్మ భగవానుని పంచముఖముల నుండి పంచ బ్రహ్మలు, పంచ ఋషులు, ఏర్పడినారన్నారు. వారి సంతతివారే మను, మయ,త్వష్ట,శిల్పి, విశ్వజ్ఞా, పంచ బ్రహ్మలు ఏర్పడి వీరు మూలపురుషులైన విశ్వబ్రాహ్మణులై పంచ వృత్తులు చేయుచున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు నాయకులు వీరా చార్యులు, పూసాల ఆంజనేయులు, దాసోహం,వెంకటేశ్వర్లు, దాసోహం ఆంజనేయులు,జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం, శ్రీమంతుల సంపత్, వెల్ది గోపాల్, లక్ష్మీనారాయణ, మనోజ్ కృష్ణమాచారి,చంద్ర సేన చారి, సత్యనారాయణ, వెంకటాచారి, రమేష్, సంతోష్, దాసోహం గోపికృష్ణ, వెంకట చారి,అనిల్, అబ్బోజి రాజనందం, రాములు, సుదర్శనం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు .



## నూతన గదుల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా అరవై ఐదు లక్షల రూపాయల నిధులతో చేపట్టిన గదుల నిర్మాణ పనులను సుల్తానాబాద్ నుండి పూసాల రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామన్నారు. కొత్త గదుల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది, గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అలాగే పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సాయిరి మహేందర్,పట్టణ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్,మండల అధ్యక్షులు చిలుక సతీష్, దన్నాయక్ దామోదర్ రావు అమిరి శెట్టి రాజలింగం, అమిరి శెట్టి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 17 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో బుధవారం ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.నందికొండ మున్సిపాలిటీలో కమిషనర్ వేణు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,విజయ పూరి సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సీఐ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య,కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు,ప్రాజెక్టు సర్కిల్ ఆఫీస్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,సీతారాం,ఎస్పీఎఫ్ డ్యామ్ ఆర్ఐ,శ్రీనివాస రావు,ఎస్ఐ రఘు బాబు,ఇంజనీర్లు సిబ్బంది,పాల్గొన్నారు. జెన్కో కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,బుద్ధవనంలో ఓఎస్ డి, సుధాన్ రెడ్డి,బీసీ గురుకులంలో,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, పైలాన్ ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు శేషు,ప్రభుత్వ కమల నెహ్రూ హాస్పిటల్ లో సీఎంఓ భాను ప్రసాద్, అటవీశాఖ కార్యాలయంలో కూడా వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17 ( వాయిస్ టుడే): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలను బుధవారం మంగపేట మండల బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ప్రధాని నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రావుల జానకిరావు మాట్లాడుతూ, మోడీ దేశం కోసం చేసే సేవలు, అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాలు మనందరికీ స్ఫూర్తి దాయకమని, ఆయన నాయకత్వం లో భారత్ ప్రపంచంలో గౌరవనీయ స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భాజపా కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. 1948లో హైదరాబాద్ రాష్ట్రం భారత్‌లో కలిసే సమయంలో ఆపరేషన్ పోలోలో అనేక మంది అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను మనం గుర్తు చేసుకుంటూ దేశ ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఎర్రం గారి వీరన్ కుమార్, సీనియర్ నాయకులు, కున్నం వెంకటరెడ్డి, సత్యం, గూడ యాదగిరి, రామ టెంకి సమ్మయ్య, ఉపాధ్యక్షులు రామ గాని నరేందర్ గౌడ్, బూర సుధాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నిడదవోలు శ్రీనివాస్, సాంబయ్య గౌడ్, మండల కార్యదర్శులు గుండారపు రోహిత్ కుమార్ బడే జగన్మోహన్ కాసర్ల మల్లారెడ్డి, బూత్ అధ్యక్షులు దిడ్డి రమేష్, ముత్తినేని సంతోష్, తోలం శంకర్, సతీష్ కాక లక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. అదేవిధంగా అందరి సమక్షంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రావుల జానకిరావు ఆధ్వర్యంలో బడే జగన్మోహన్ ని బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీగా ఎన్నుకోవడం జరిగింది.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 18 సెప్టెంబరు 2025



## ఘనంగా భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-17 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల కేంద్రలోని వైశ్యా భవన్ లో భారత ప్రధాని నరేంద్రమోదీ డెబ్భై ఐదవ జన్మదినం పురస్కరించుకుని సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సేవా పక్వడా జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్లు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కాసగోని నిర్మల, మండల కన్వీనర్లు ఉషన అన్వేష్ యాదవ్, ఎల్లేంకి రాజుల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ వారి సౌజన్యంతో మెగా రక్త దాన శిబిరం నిర్వహిచడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి హాజరై రక్త దాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది, అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న భారత దేశాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన నాయకులు నరేంద్రమోదీ అని అన్నారు.జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి డెబ్భై ఐదు యూనిట్ల రక్తం ఇవ్వడం సంతోషంగా ఉందని, గత పన్నెండు సంవత్సరాలుగా దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకి తీసుకుపోతున్నాడని, తనకంటూ ఒక కుటుంబం లేకుండా దేశప్రజలే తన కుటుంబసభ్యులుగా నరేంద్రమోదీ బావిస్తారని, ఆర్టికర్ మూడు వందల డెబ్భై రద్దు, రామ మందిర నిర్మాణం, పుల్వామా ఉగ్రవాదులను మట్టుపెట్టడం గ్రామాల్లో తొంభై శాతం రహదారులు పూర్తి చేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో వారు మరెన్నో జన్మదినాలు జరుపుకుని దేశాన్ని మరెంతో ముందుకు తీసుకు వెల్లాలన్నారు..

ఈ కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు మీసా అర్జున్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మహేందర్ యాదవ్, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, నాయకులు చింతల లింగా రెడ్డి,రఘుపతి రావు, చాతరాజు రమేష్,గుంటి కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కందునూరి కుమార్,గుడ్ల వెంకటేష్, సతీష్, పింగళి సమ్మిరెడ్డి,ఎర్రం సంతోష్ రెడ్డి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి,చిట్టవేని సదయ్య,ఎగుర్ల రాజయ్య, నల్లవేల్లి శంకర్, పసిడ్ల రాజు, వడ్లకొండ మహేష్ గౌడ్, శేఖర్ మాస్టర్, జెట్టి శ్రీనివాస్,ఆకుల లక్ష్మణ్,పొలం వేణు, మారం రమేష్, వలస సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



తిమ్మాపూర్, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే):నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణలో ఇంతకాలానికి ఇప్పుడు అసలు సిసలైన ప్రజాస్వామ్య పాలన కొనసాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు.సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలకు,మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,పార్టీ నాయకులు బండి మల్లేశం,అలువాల కుమార్, పెంట వినోద్ కుమార్,వేల్పుల మధు, కేతిరెడ్డి ఎల్లారెడ్డి,బి.రాజమల్లయ్య పాల్గొన్నారు.

## బతుకమ్మ,దసరా పండుగల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం

తిమ్మాపూర్, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే): మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా బతుకమ్మ,దసరా పండుగల నిర్వహణకు అవసరైన ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఆరు మండలాల ఎంపీడీవోలు,తహసీల్దార్లు, ఎంపీవోలు,పోలీసు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ,దసరా నవరాత్రోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేయాలన్నారు. అంతేకాకుండా చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్,పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు.రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్,పోలీస్ శాఖల అధికారులంతా సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

## ఎన్.ఎస్.యు.ఐ నాయకులపై దాడి అమానుషం

### కరీంనగర్ జిల్లా మాజీ ఎన్.ఎస్.యు.ఐ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్



కరీంనగర్, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే):ఢిల్లీ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఎలక్షన్స్ లో ఎన్.ఎస్.యు.ఐ నాయకులపై పోలీసుల దాడి అమానుషమని, ప్రభుత్వ ప్రోద్బలంతో పోలీసులు దాడి చేయడంతో ఎబివిపి నాయకులు గెలుపుపై కలలు కంటున్నారని కరీంనగర్ జిల్లా మాజీ ఎన్.ఎస్.యు.ఐ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ విమర్శించారు. తెలంగాణా రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు ఎడవల్లి వెంకట్ స్వామి ఆదేశాలు మేరకు కరీంనగర్ జిల్లా ఎన్.ఎస్.యు.ఐ నాయకులు ఢిల్లీకి తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ బిజెపి ఓట్ చోరీతో అధికారంలోకి వచ్చినట్టుగా ఏబీవీపీ కూడా ఢిల్లీ విశ్వవిద్యాలయం ఎలక్షన్స్ లో ఓట్ చోరీ చేసి గెలవాలనిచూస్తోంది మరియు పోలీసులు కూడా ఏబీవీపీకి మద్దతుగా ఉండడానిఎన్.ఎస్.యు.ఐ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. కరీంనగర్ జిల్లా మాజీ ఎన్.ఎస్.యు.ఐ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్ ఢిల్లీకి చేరుకుని అంకితభావంతో కూడిన బృందంతో కలిసి ఢిల్లీ విశ్వవిద్యాలయంలో చురుగ్గా క్యాంపింగ్ చేస్తున్నారు.

# ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ప్రధాని మోదీ

### ప్రధాని మోదీకి కరీంనగర్ జిల్లా బిజెపి పక్షాన 75వ జన్మదిన శుభాకాంక్షలు.

### జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే): భారత ప్రధాని నరేంద్ర మోది ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ జిల్లా కన్వీనర్,కో కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి,దురుశెట్టి సంపత్ ఆధ్వర్యంలో కరీంనగర్ వైశ్య భవన్లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు,మోడీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.దాదాపు 75 యూనిట్ల రక్తదానాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఈ సందర్భంగా అందించారు.రక్తదాన శిబిరాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన మోడీ దేశ అత్యుత్తమ పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని తెలిపారు.ముఖ్యంగా ప్రధాని మోదీ 2014, 2019, 2024 లో మూడు వరస లోక్ సభ ఎన్నికల్లో సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారన్నారు.ఈ విజయం మోడీని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీతో సమానంగా నిలిపిందని తెలిపారు.ముఖ్యంగా 2025 జూలై 24 నాటికి ప్రధాని మోదీ 4078 రోజులు నిరంతరంగా పదవిలో ఉండి ఇందిరాగాంధీ 4077 రోజుల రికార్డును బ్రేక్ చేశారని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయంగా అత్యధికంగా గౌరవాలు పొందిన భారత ప్రధానిగా రికార్డు సృష్టించారని,ఇప్పటివరకు 18 దేశాలు మోదీ కి ఆయా దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందించాయన్నారు.ఇలాంటి పురస్కారాలు ఇంతకుముందు ఏ ప్రధానికి దేశంలో దక్కలేదని ఇది కూడా ఒక రికార్డు లాంటిదేనన్నారు. ప్రధాని మోదీ గొప్ప దేశభక్తుడని , నిరంతరం దేశం కోసమే ఆలోచన చేస్తూ, భారతదేశ దిశ దశ ను మార్చుడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి అనేక సాహసోపేత, సాహస నిర్ణయాలు తీసుకొని ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. సేవా పక్షం జిల్లా కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు,సేవా పక్వాడ కో కన్వీనర్ దురుశెట్టి సంపత్, వాసాల రమేష్, కళ్లెం వాసుదేవ రెడ్డి, దుబాల శ్రీనివాస్, ఎన్నం ప్రకాష్ ,బల్బీర్ సింగ్,గుజ్జ శ్రీనివాస్,సిద్ధి సంపత్,జోన్ అధ్యక్షులు తణుకు సాయి కృష్ణ పాదం శివరాజ్, బండారి గాయత్రి,అవుదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి ,బొడ్డు అశోక్,బొడ్ల శ్రీరాములు,అనిల్, మహిపాల్ రెడ్డి,కైలాస నవీన్, వినోద్, అక్షయ్, గాజుల స్వప్న, ఉప్పరపల్లి శ్రీనివాస్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు,పట్టణ బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## వరల్డ్ మోస్ట్ పాపులర్ లీడర్ ప్రధాని మోదీ

### మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు



కరీంనగర్ రూరల్,సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే):భారత ప్రధాని నరేంద్ర మోది వరల్డ్ లోనే మోస్ట్ పాపులర్ లీడర్ స్థాయిలో ఉన్నారని,ప్రపంచ దేశాలు మొత్తం ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నాయని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాససత్యనారాయణరావు తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు బాససత్యనారాయణరావు ప్రారంభించి మాట్లాడారు.సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన మోడీ దేశ అత్యుత్తమ పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని తెలిపారు.ముఖ్యంగా ప్రధాని మోదీ 2014, 2019, 2024 లో మూడు వరస లోక్ సభ ఎన్నికల్లో సాధించిన తొలి కాంగ్రెసేతర నాయకుడిగా చరిత్ర సృష్టించారన్నారు.ఈ విజయం మోడీని జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీతో సమానంగా నిలిపిందని తెలిపారు.2025 జూలై 24 నాటికి ప్రధాని మోదీ 4078 రోజులు నిరంతరంగా పదవిలో ఉండి ఇందిరాగాంధీ 4077 రోజుల రికార్డును బ్రేక్ చేశారని తెలిపారు.అలాగే ప్రధానమంత్రి మోదీ అంతర్జాతీయంగా అత్యధికంగా గౌరవాలు పొందిన భారత ప్రధానిగా రికార్డు సృష్టించారని, ఇప్పటివరకు18 దేశాలు మోదీకి ఆయా దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందించాయన్నారు. ఇలాంటి పురస్కారాలు ఇంతకుముందు ఏ ప్రధానికి దేశంలో దక్కలేదని ఇది కూడా ఒక రికార్డు లాంటిదేనన్నారు.ప్రధాని మోదీ గొప్ప దేశభక్తుడని,నిరంతరం దేశం కోసమే ఆలోచన చేస్తూ,భారతదేశ దిశ దశ ను మార్చుడానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి అనేక సాహసోపేత,సాహస నిర్ణయాలు తీసుకొని ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బూత్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర

### పోషణ మాసోత్సవ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



తిమ్మాపూర్, సెప్టెంబర్ 17(వాయిస్ టుడే): ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడంలో అంగన్ వాడీ టీచర్ల పాత్ర అత్యంత కీలకమైనదని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్.ఎం.డీ కాలనీలో మహిళా ప్రాంగణంలో పోషణ మాసోత్సవం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలను శారీరకంగా,మానసికంగా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు.అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసినవారవుతారని ఆయన పేర్కొన్నారు.అంగన్ వాడీ కేంద్రాలపై ప్రజల్లో కొంత అపనమ్మకం ఉందని, వారిలో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల అంగన్ వాడీ కేంద్రాల పనితీరు ఎంతో మెరుగుపడిందని, ప్రైవేటు పాఠశాలలు ధీటుగా పని చేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల నుంచి ఆదరణ పొందడం కోసం ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు పోవాల్సిన అవసరం లేదని,అంగన్వాడీ టీచర్ల పనితీరే మనకు ప్రచార అస్త్రాలు కావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అందుకే అంగన్ వాడీ కేంద్రాల్లో చేరిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని,పోషక విలువలతో కూడిన బలవర్ధక ఆహారాన్ని అందించాలని,కోడి గుడ్లతోపాటు కూరగాయలు,ఆకుకూరలు విరివిగా ఇవ్వాలన్నారు. చిన్నప్పటి నుంచి పిల్లల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు.పోషణ మాసాన్ని ఒక నెలకే పరిమితం చేయకుండా సంవత్సరం పొడుగునా కొనసాగించాలని,ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు.అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించి చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి,ఇంచార్జ్ సీడీపీవో శ్రీలత,తిమ్మాపూర్ మండల తహశీల్దార్ కె.శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారావు,ప్రాంగణం పరిధిలోని మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## బతుకమ్మ పాట చిత్రీకరణ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 17: తెలంగాణ ఆడపడుచుల అతిపెద్ద పండుగ అయినా బతుకమ్మ పాట బోయినపల్లి మండలం కు చెందిన కొరియోగ్రాఫర్ కత్తెరపాక శ్రీనివాస్ దర్శకత్వంలో చిత్రీకరణ జరిగింది. బతుకమ్మ పాట చిత్రీకరణ అందమైన పలు లోకేషన్ ల లో చిత్రీకరించారు. బతుకమ్మ పాట ను సన,మామిడి సాయిలు లు గానం ఆలకించగా సౌకత్ అలీ నిర్మాతగా వ్యవహరించారు. హీరో హీరోయిన్గా సన, సాయిలు లు నటించగా త్వరలోనే సన సింగర్ యూట్యూబ్ ఛానల్లో రాబోతున్నట్లు తెలిపారు



## కౌశిక్ రెడ్డికి మతి భ్రమించింది

### కౌశిక్ రెడ్డి పై తీవ్రంగా మండిపండ ప్రణవ్

హుజురాబాద్ సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే): కౌశిక్ రెడ్డి సీజో ఫెర్నియా అనే మానసిక జబ్బుతో బాధపడుతున్నాడని,వెంటనే కౌశిక్ రెడ్డిని దవాఖానలో చూపించాలని వారి కుటుంబ సభ్యులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజా పరిపాలన దినోత్సవం లోని భాగంగా జాతీయ జెండాను ఎగురవేసి ఆనాటి రజాకార్ల నుండి పోరాడిన పోరాట యోధులనుగుర్తు చేసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%. స్కూల్ పిల్లాడికంటే చిన్నవాడిలాగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడని,తెలంగణ రాష్ట్ర ప్రయోజనాలు,రాష్ట్ర అభివృద్ధి,రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కలుస్తామని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసే కౌశిక్ రెడ్డి దమ్ముంటే ఆధారాలు చూపెట్టాలని అన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎందుకు ఓటు వేయలేదో చెప్పాలని,ఒక తెలుగువాడిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇవ్వాల్సింది పోయి అసలు ఎన్నికకే దూరంగా ఉండి రాజకీయాలు చేయడం చూస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఎంత అక్కసుతో ఉన్నారో అర్థం అవుతుందని అన్నారు. అవినీతి గురించి,స్కాంల గురించి బీఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్,కవిత నే చెప్పారని,హుజురాబాద్ లో రెండేళ్లు ఎమ్మెల్సీగా ఉండి ఒక్క కమిటీ వేయకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన కౌశిక్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గు చేటని,తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ,ఆలయాల,పార్టీ కమిటీలను నియమించామని ఇది కౌశిక్ రెడ్డికి మాకు ఉన్న తేడా అని అన్నారు. అంతేకాకుండా ఉద్యమ పార్టీగా మొదలెట్టి రాజకీయ పార్టీగా మారిన తర్వాత దేశంలోనే అత్యంత డబ్బు కలిగిన ప్రాంతీయ పార్టీగా ఎలా ఎదిగింది బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిగా తెలంగాణ ను దోచుకొని భారత రాష్ట్ర సమితిగా దేశాన్ని దోచుకోవడానికి బయలుదేరితే రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పి ప్రతిపక్షానికి కూర్చోబెడితే పార్లమెంట్ ఎన్నికల్లో ఇంటికే పరిమితం చేశారని అన్నారం.ఇకపై భారత రాష్ట్ర సమితిని బోగస్ రాష్ట్ర సమితిగా నామకరణం చేయాలని అన్నారు. కౌశిక్ రెడ్డి వన్ టైం ఎమ్మెల్యే అని,హుజూరాబాద్ భవిష్యత్ కాంగ్రెస్ పార్టీదేనని,ఆరోపణల కంటే అభివృద్ధిలో పోటీ పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుకు విలాసాగర్ పాఠశాలలో ఘన సన్మానం



జమ్మికుంట సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే): జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట మండల్ లెవల్లో ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక కాబడిన ఎం పి యు పి ఎస్ విలాసాగర్ పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్నను ఈరోజు విలాసాగర్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం గ్రామ సెక్రెటరీ మరియు పిల్లలు పూలమాల మరియు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయురాలు అయినటువంటి స్వప్న సేవలు కొనియాడారు. అవార్డు గ్రహీత స్వప్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు వారి సహకారాలకు ధన్యవాదాలు తెలియజేసి పిల్లల కోసం టీచర్లు ఎంతో కష్టపడతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత స్వప్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి రజాక్ పాషా ఉపాధ్యాయ బృందం కుర్ర శ్రీనివాస్, కుమారస్వామి , రజిత, గ్రామ సెక్రటరీ విష్ణు మరియు పిల్లలు పాల్గొన్నారు.